2014 అక్టోబర్

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

రెవ.డా॥ కె. జోసఫ్

సర్క్యులేషన్ :

సామ్రాట్ కొడవటికంటి

## లోపలి పేజీల్లో...


సంపాదకీయం 02
ఎడిటర్
అపొస్తలుడు కొడవటికంటి 03
లియో టాల్‌స్టాయ్ ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 06
క్రైస్తవులు భయపడతగునా
ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 10
యౌవనకాలం 13
బ్రదర్ కె. సామ్రాట్‌గారు
ప్రయోజనకరముగా.... 15
శ్రీమతి మాధురిమరియన్
యేసే నిత్యజీవానికి ఏకైక మార్గం
రెవ. డా॥ కొడవటికంటి విక్రాంత్ 17
విలియం కేరీ శ్రీమతి రిబ్కా విక్రాంత్ 20
సాక్ష్యము ఈదర యేసుదాసు 22
అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ 24
శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు


**చందా వివరములు :**

సంవత్సర చందా రూ. 100/-
పోషక చందా రూ. 500/-
జీవిత చందా రూ. 1000/-
విడి ప్రతి రూ. 10/-

India Evangelistic & Relief Fellowship

| EVANGELISM | RELIEF |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelestic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Leprosy Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International | Children Care Ministry |
| Hanna Women Ministries | |

**మా చిరునామా :**

ఎడిటర్
పరిశుద్ధత
పోస్‌బాక్స్ నెం. 28
ఒంగోలు - 523001
ఫోన్ : 08592-231281

**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ | ..... | రూ. 3,000/- |
| టైటిల్ 3వ పేజీ | ..... | రూ. 2,000/- |
| లోపలి పేజీ | ..... | రూ. 1,000/- |

# సంపాదకీయం.....



ప్రభువునందు ప్రియ పరిశుద్ధత పాఠకులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు.

ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనేక సంఘటనలు ప్రభువు యొక్క రెండవ రాకడ అతి సమీపముగా ఉన్నదని తెలియజేస్తున్నాయి. “మరియు ఈ రాజ్య సువార్త సకల జనులకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటు తరువాత అంతము వచ్చును” అని మత్తయి సువార్త 24:14 లో వ్రాయబడిన ప్రకారము నేటి కాలములో సువార్త ఎంత విరివిగా పత్రికల ద్వారా, టి.వి. ద్వారా, ఇంటర్నెట్ ద్వారా, సెల్‌ఫోన్ ద్వారా సువార్త భూదిగంతముల వరకు ప్రకటింపబడుతూనే ఉంది. కాబట్టి ప్రభువు రెండవ రాకడ యొక్క సూచనలు మనం నిశితంగా గమనించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభువు రాకడను ఎదుర్కొనుటకై మనల్ని మనం సిద్ధపరుచుకోవాలి. ప్రభువు దొంగలాగా వస్తానని చెప్పాడు కాబట్టి ఎల్లప్పడు కనిపెట్టుకొని ఉండాలి. బుద్ధిలేని కన్యకలులాగా మనం సిద్ధముగా లేకపోతే మనం విడువబడతాము. మా వంతుగా పరిశుద్ధత పాఠకులను ప్రభువు యొక్క రెండవ రాకడకు సిద్ధపరచవలసిన బాధ్యత మా మీద ఉంది. పత్రికను ఆదరిస్తున్నందుకు మీ అందరికి నా కృతజ్ఞతలు. మేము ప్రారంభించిన ఇంటర్నెట్ ఎడిషన్ పాఠకులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అనేకమంది ఫోన్స్ ద్వారా, ఉత్తరాల ద్వారా తెలియజేస్తున్నందుకు మా ప్రయాస వృధాకానందుకు సంతోషంగా ఉంది. శ్రీమతి మాధురి మరియన్‌గారు పాడిన “పరిశుద్ధ గీతములు” అన్ని ఇంటర్నెట్‌లోకి అందుబాటులోకి తెచ్చాము. అంతేకాక “పరిశుద్ధ ప్రవాహిని” టి.వి. కార్యక్రమాల వీడియోలను కూడా త్వరలో వెబ్‌సైట్‌లో పెట్టాలని ఆలోచిస్తున్నాము. ప్రార్థించండి, సహకరించండి. ప్రభువు మిమ్మును దీవించును గాక!

–ఎడిటర్

సీరియల్

# అపొస్తలుడు

8

**– కొడవటికంటి**

అయితే యోహాను సమస్తము వదలి చివరకు మామూలు వస్త్రాలు మామూలు భోజనాన్ని కూడా విసర్జించి కొండగుహలో జీవిస్తున్నాడు. చట్టపరంగా ఏ అధికారి కాదు, ఏ ఆస్థిలేదు, చదువులేదు, యెరూషలేము దేవాలయ దర్శనము లేదు. ఉదయ సాయంకాలాల బలి అర్పణలు లేవు, మతగ్రంథ పఠనము లేదు. అయినా యెరూషలేము ఆలయంలో అర్చన చేసే ఇరవై నాలుగువేల మంది యాజకులు, వందల కొలది తనలాంటి శిష్యులు, పరిసయ్యులు వీరందరి కంటే ఎక్కువ ప్రాధాన్యత ఎలా వచ్చింది? అతని ముఖంలో ఆ కాంతి ఎలా వచ్చింది? ఈ ధర్మశాస్త్రపు నీతి కంటే ఆలయ సేవకంటే, పూజాపున స్కారముల కంటే ఇంకా ఏదైనా శక్తి ఉందా? తను ఇప్పుడు దేవుని నిమిత్తమై తీసుకొన్న నిర్ణయం కంటే వేరొక ఉత్తమమైన (మార్గం) నిర్ణయం ఉందా? ఇంత చదువు, శ్రమ. ఇదంతా నిజమా? యోహానుగారి ప్రసంగాలు నిజమా? పరిసయ్యుడనైన నేను కూడా అన్యులవలె బాప్తిస్మము తీసుకోవాలా?

ఎన్నెన్నో ఆలోచనలతో మనస్సు నిండిపోతుంది. ఒకవేళ యోహానుగారు చెప్పినట్లు మెస్సయ్య వచ్చి మన మధ్యనే ఉంటే ఆయనను సందర్శించేది ఎలా? ఎలా కనుక్కోవడం? యోహానుగారికి కూడా ఇప్పుడు మెస్సయ్య ఎక్కడున్నదీ తెలియదు. తెలిస్తే ఆయన కూడా మెస్సయ్య దగ్గరే ఉండేవాడు. మెస్సయ్య యెరూషలేములోనే ఉంటాడా? లేక పాలస్తీనాలోని అన్ని ప్రదేశాలలో తన రాజ్యం స్థాపిస్తాడా? ప్రపంచమంతటికీ మెస్సయ్యగా అన్ని రాజ్యాలను కూలద్రోసి యెరూషలేమును రాజధానిగా చేస్తాడా? ప్రపంచం చిన్నది కాబట్టి, దావీదు రాజు అన్ని రాజ్యాలు జయించాడు. దావీదు రాజు తర్వాత ఇప్పటికి వెయ్యి సంవత్సరాలు. ప్రపంచం పెద్దదయి పోయింది. అలెగ్జాండర్, పాంపే, జూలియస్ సీజర్, ఆక్టోలియస్ వంటి మహా చక్రవర్తులు పరిపాలించారు. ఆ విధంగా మెస్సయ్య పరిపాలన చేస్తే మరి ఈ చదువులవల్ల మెస్సయ్యను ఎలా వెంబడిస్తాము? మెస్సయ్యకు కావల్సింది యుద్ధవీరులు కదా? మరి ఈ ప్రశ్నలన్నింటికి జవాబు ఏది? అసలు యెహోవా దేవునికి ఇష్టమైన సేవ ఏది? మెస్సయ్యకు సహజరుడై ఉండటమా? లేక ఆలయసేవ, ధర్మశాస్త్ర బోధనా?

ఒలీవల కొండ మీదకు బండి చేరేటప్పటికి సాయంకాలం అయింది. సూర్యుడు యెరూషలేము కొండ మీదుగా క్రిందకు దిగుతున్నాడు. సన్‌హెడ్రిన్ సభ రేపు కూడుకొన్నప్పుడు లెహాయేలు తన నివేదికను సభకు సమర్పిస్తాడు. రేపు తెల్లవారుజామున వేకువనే యొప్పే నుండి బయలుదేరే ఓడలో తను తన స్వదేశము తార్సుకు ప్రయాణం చెయ్యబోతున్నాడు.

సమయం రాత్రి చాలా పొద్దుపోయింది. తన జీవితంలో ఇక ప్రయాణం అనేది ఉండదేమో అనిపించింది. రేపో మాపో సన్‌హెడ్రిన్ సభ కూడినప్పుడు గమలియేలు గారు తనని సభ్యత్వమునకు పరిచయం చేస్తారు. తర్వాత తనని రబ్బీగా ప్రతిష్టిస్తారు. తన జీవితధ్యేయం పూర్తి అయింది అన్నట్లు తను భార్యను పిలిపించుకుంటాడు. యెరూషలేములోగాని, సిసారియాలోగాని, గలలియ ప్రాంతంలోగాని, సన్‌హెడ్రిన్ సభకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. తన అధీనంలో ఉండే సమాజ మందిరాలు వాటి యొక్క ఆదాయం, నిర్వహణ అంతా తనదే బాధ్యత.

ఐదు సంవత్సరాల క్రితం వదలి వెళ్ళిన యెరూషలేముకు, నేటికి ఏ మార్పు కనబడలేదు. గమలియేలుగారి యొక్క ఆశ్రమంలో పనివారు కూడా ఎక్కువగా మారినట్లు లేదు. సౌలు లేచి నిలుచుండి కిటికీలో నుండి క్రిందకు చూశాడు. యెరూషలేము నిద్రకు ఉపక్రమించినట్లుగా కనిపించింది. తల మీద పాగా తీసి గోడకి తగిలించాడు. తన తలమీద వెంట్రుకలు కొద్దిగా పలచబడటానికి మొదలుపెట్టాయి. తన వయస్సు ఇప్పుడు ముప్పై ఆరు సంవత్సరాలు.

కుప్రీయుడైన యోసేపును ఉదయాన్నే కలవాలి. తనకంటే వయస్సులో నాలుగు సంవత్సరాలు పెద్దవాడు. సంపదలో తనతో సమానుడే. కుప్రలో విస్తారమైన పంట పొలాలు, పండ్లతోటలు అతనికి ఉన్నాయి. అతని అక్కను కూడా యెరూషలేములోనే ఇచ్చారు. ఆమెకు యువకుడైన కుమారుడు. రోమీయుల పేరు పెట్టుకున్నారు మార్కు అని. అయితే అతని హీబ్రూ నామము యోహాను. యోసేపు బావ రోమీయుల అధికారులతో ఎక్కువ సంబంధాలు కలిగి ఉన్నాడు. యోసేపు తన అపార సంపదల వలన, ఉన్నత విద్య వలన సన్‌హెడ్రిన్ సభ సభ్యుడై ఉన్నాడు. ఆరు అడుగుల ఎత్తు పసిడి ఛాయ, విశాలమైన ఛాతి, విద్యావేత్త యోసేపు. ధర్మశాస్త్రంలో సమూయేలుగారి గ్రంథంలో బెన్యామీనీయుడైన సౌలుని గూర్చి వ్రాయబడి నట్లుగా అతడు బహు సౌందర్యముగల యువకుడు. ఇశ్రాయేలీయులలో అతని వంటి సుందరుడొకడును లేదు. అతడు భుజాలు మొదలుకొని పైకి ఇతరుల కంటె ఎత్తు గలవాడు అని వ్రాయబడింది. అయితే కుప్రీయుడైన యోసేపు సౌలు రాజుకంటే అందగాడు అనిపిస్తుంది. అందానికి తగ్గ గుణం ఉంది. కానీ ఎప్పుడూ దైవచింతన. ఇవి చూపరులకు ఇతను ధర్మశాస్త్రమంతా బాల్యము నుండే నెరవేర్చుతున్నట్లుగా ఉంటాడు అనిపిస్తుంది. విచారంగా, మౌనంగా ఉంటాడు. తనంటే అతనికి చాలా అభిమానము, ప్రేమ. యోహానుగారి దగ్గరకు పంపబడిన యాజకులు, లేవీయులతో తను పంపబడినది ఇతని వలనే! తనంటే ప్రాణం పెడతాడు. ఎవరు వచ్చి దానం అడిగినా లేదు అనడు. ఉదయాన్నే అతనితో కలసి గమలియేలుగారి దర్శనం చేసుకోవాలి. గమలియేలుగారికి కూడా కుప్రీయు డైన యోసేపు అంటే తగని అభిమానము, ప్రేమ. తార్సు నుండి యెరూషలేము చేరిన సౌలు ఈ విధముగా చాలాసేపు ఆలోచించి చివరికి నిద్రపోయాడు.

దావీదు మహారాజు ఏర్పరచిన విధంగానే యెరూష లేము దేవాలయంలో ఇరవై నాలుగు వేలమంది యాజకులు సేవ చేస్తున్నారు. వీరు ప్రతిరోజు ఉదయాన్నే చీట్లు వేసుకొని ఎవరికి వచ్చిన పనిని వారు చేస్తుంటారు. ఈ యాజకులం దరూ యెరూషలేముకు చుట్టుప్రక్కల పదిమైళ్ళ దూరంలోపు ఉన్న గ్రామాలలోను, పట్టణాలలోను నివసిస్తుంటారు. వారి వంతు వచ్చినప్పుడు ఏడురోజుల సేవాకార్యక్రమంలో దేవాలయం ప్రక్కన నిర్మించబడిన మూడు అంతస్థుల భవనంలో వసతి కల్పించబడుతుంది.

ప్రతిరోజు ఉదయాన్నే 5 గంటలకు యాజకులు వెండి బూరలు ఊదుట ద్వారా ఆలయంలో పని ప్రారంభమవు తుంది. ఉదయం ఏడు గంటలకు సాయంకాలం మూడు గంటలకు నిత్యనైవేద్యము దహనబలి జరుగుతుంది. వేకువ జామునే యాజకుల వెండిబూరల ధ్వనికి, అలవాటు ప్రకారం సౌలు నిద్ర మేల్కొన్నాడు. స్నానంచేసి ఫలహారం చేశాడు. ఇంతకు ముందు తను ఇక్కడ ఒక శిష్యుడు. ఇప్పుడు గురువు – రబ్బీ అందువలన తనెవరో తెలియక పోయినా వారినుండి తన రబ్బీ వేషధారణనుబట్టి వందనములు స్వీకరించుట ఒక మార్పు. ఇప్పుడు ఇంతకు ముందుకన్నా శిష్యులు గమలియేలుగారి వద్ద ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంది.

గమలియేలుగారి ఇంటివద్ద నుండి దక్షిణంగా బజారు వైపుగా కదిలాడు. కొంచెంసేపు కొండ దిగినట్లు పల్లపు ప్రాంతపు ప్రయాణం తర్వాత దేవాలయం బయటి ప్రాంగణం కనబడుతుంది. సౌలు యెరూషలేము వీధులలో ప్రవేశించినప్పుడు కలిగిన భావనలో ఎప్పటిలాగే దావీదు మహారాజు జ్ఞప్తికి వచ్చాడు. ఆ మహారాజు ఏర్పరచిన పట్టణం ఇది. నేడు రోమా సైనికులు మిల్లో కోట మీదుగా కాపలా కాయడం కనిపించింది. ఎంత మార్పు! దేవుని చిత్తం లేకుం డానే ఇవన్నీ జరిగాయా? ఒకప్పుడు నాతాను ప్రవక్త ద్వారా 'నీ మట్టుకు నీ సంతానమును, నీ రాజ్యమును నిత్యము స్థిరమగును' అని సెలవిచ్చిన ప్రభువు, నేడు ఈ పట్టణపు ప్రాకారాల మీద రోమీయుల సైన్యం కాపలా కాయడాన్ని చూడటం లేదా? అనుకుంటూనే ఆలయ ప్రవేశ ద్వారం దగ్గరకు వచ్చాడు.

అతి విలువైన వస్త్రాలు ధరించిన హేరోదీయులు, మతడాంబికులైన పరిసయ్యులు, సామాన్య పౌరులు, పాలస్తీనా వాసులేకాక రోమా సామ్రాజ్యమంతటి నుండి,

నలుదిక్కుల నుండి వివిధ దేశాల నాగరికత చూపించే వస్త్రధారణ. ప్రపంచంలోని అన్ని దేశాలను కలిపే కూడలిగా ఈ దేవాలయం ఉంది. తనకు ఎదురయ్యే ప్రతి రోమా సైనికుడు తనలోని ఈ యూదా అభిమానానికి అడ్డుకర్ర. రోమా సైనికుని చూసినంత మాత్రాన్నే కుంచిం చుకొనిపోయే తన హృదయం కొంతకాలం క్రితం పిలాతు ఈ పరిసరాల లోనే సీజరు (కైసరు) విగ్రహప్రతిష్ఠకు పూనిన సందర్భంలో తను వుంటే ఇంకెంత కృంగిపోయేదో!

దేవాలయ ప్రాంగణంలో ప్రవేశించటానికి ఉంచిన ఇత్తడి తలుపు చాలా బరువైనది. కనీసం ఇరవైమంది బలమైన పురుషులు కలిసినను దానిని కదిలించలేరు. దాని ద్వారా ప్రవేశించగానే అన్యజనులకైన మండపం. దూరదేశాల నుండి వచ్చిన అన్యులు ఈ మండపం దాటి లోనికి ప్రవేశించరాదు. అన్యజనులకై ఏర్పాటు చేయబడిన ప్రదేశాన్ని మాత్రం ఇప్పుడు అన్నాగారి బజారుగా మార్చారు. ఇక్కడే బలిపశువులు కొనుగోలు చెయ్యాలి. రూకలు మార్చుకోవాలి. అన్ని వ్యాపారాలకు అన్యజనులకు కేటాయించిన ప్రదేశాన్ని వాడుకుంటారు. ఈ స్థలము నుండి దేవాలయం వైపుకు ఎటువైపు వెళ్ళాలి? అనుకున్నా, ఎదురుగా ప్రకటన హెచ్చరిక కనబడుతుంది. ఈ సంకేతాన్ని చదువకుండా ఎవరూ ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేరు.

సౌలు ఆ వ్రాయబడిన బల్ల దగ్గరకి వచ్చాడు. ఇశ్రాయేలు కానివారు ఈ భాగము దాటిన మరణశిక్ష అని వ్రాయబడి ఉంది. అక్కడ నుండి కుడిప్రక్కగా స్త్రీల విభాగము. ఏ పరిస్థితులలోను స్త్రీలు వారికై ఏర్పరచిన ప్రాంగణాన్ని దాటి ముందుకు పోకూడదు. దేవాలయ ములో ఏ స్త్రీ అయినను ప్రవేశించకూడదు. పురుషులు కూడ ఇరవై ఏళ్ళు దాటని వారు ఆలయములో ప్రవేశించకూడదు.

సౌలు అక్కడ నుండి బలిపీఠము దగ్గరగా ఉన్న ప్రవేశ ద్వారము దగ్గరకు నడిచాడు. ఉదయకాలపు బలి పశువు యొక్క హోమము పైకి లేస్తూనే ఉంది. పదిహేను అడుగుల ఎత్తున ఆకాశానికి ఎగిసే పొగ ఈ ప్రాంతమంతా ఒక రకమైన వాసనతో నిండిపోతుంది.

సౌలు లేవీయుడైన హేలేదు కోసం అక్కడ విచారించాడు. హేలేదు ఇంక అయిదు రోజుల తర్వాత ఆలయానికి వస్తాడని తెలుసుకొని గొర్రెల ద్వారము గుండా బయటకు వచ్చి పట్టణంలో ప్రవేశించాడు.

ఒకప్పుడు యెరూషలేము పట్టణమంతా దేవుని ఆలయం అనిపించేది. రోమీయుల రాకతో పట్టణంలోని ఎక్కువభాగం ప్రధాన యాజకుని సామ్రాజ్యంగా మారింది. ఇప్పటికి వంద సంవత్సరాల నుండి ప్రధాన యాజకుని నియామకం రోమాలోని సీజరు దయాభిక్ష అయింది.

దేవాలయపు ప్రహరీ ప్రక్కగా దక్షిణం తట్టు తిరిగి ఆ గోడ వెంబడి నడుస్తూ మార్కు ఇంటివద్దకు వచ్చేటప్పుడు, పై అంతస్తు వీధి వాకిలి దగ్గర నుండి హేలేదు పెద్దగా కేకలేసి వందనం చేయడం చూశాడు. హేలేదుకు బర్నబా అంటే ఎంత ప్రేమో సౌలు అన్నా అంతే ప్రేమ

అయిదు సంవత్సరాలా తర్వాత మరలా యెరూషలేము తిరిగి వచ్చిన సౌలును చూడగానే మెట్ల మీద గుండా దిగేంత వరకు ఆగలేదు. మిద్దెమీద నుండి దూకుతాను అన్నంత ఆవేశంగా సౌలును చూస్తూ మెట్లు దిగి సౌలుని కౌగలించుకున్నాడు. హేలేదుకు ఒక్కసారిగా పది సంవత్సరాల వయసు వచ్చిపడినంతగా మారిపోయాడు. ముప్పై సంవత్సరాల వయస్సు మించిన వాడు, అరవై సంవత్సరాల వయసుగలవానిగా కనిపిస్తున్నాడు. హేలేదు తల ఎత్తి సౌలు కళ్ళలోకి చూశాడు. తృప్తిగా నవ్వాడు సౌలు.

సౌలుతో "వివాహము అయిన కబురు వచ్చింది. అమ్మాయిని కూడ తీసుకొని వచ్చావా?" అని అడిగాడు.

"లేదు" అన్నట్లు సౌలు తలూపాడు.

"ఎప్పుడు వచ్చావు?" అడిగాడు హేలేదు.

"రాత్రి బాగా ప్రొద్దుపోయిన తర్వాత, గమలియేలుగారి దగ్గర..." అని ఆగాడు సౌలు.

"అక్కగారింటికి వెళ్ళలేదా?" అని అడిగాడు హేలేదు.

"లేదు. ఈ అక్కగారింటికి వచ్చాను. తర్వాత అక్కడికి" చెప్పాడు సౌలు.

**(సశేషం)**

సీరియల్

8

# చేజారిన అవకాశం

## (లియో టాల్‌స్టాయ్)

ఏదో తెగించి ఉన్నాడు అనుకొన్నాడు ఇవాన్. 'నా ఇల్లు తగులబెడితే వాడి ఇల్లు తగులబడి పోతుందిగా!' అనుకొన్నాడు. మరలా కొంచెంసేపు ఆలోచించి 'ఒకవేళ నా ఇంటికి నిప్పు పెట్టాలనుకుంటే వెనుక ప్రక్కగా వచ్చి నిప్పు ముట్టించి ఎవరికి కనబడకుండా వెళ్ళిపోవచ్చు' అనుకొన్నాడు. ఆ ఆలోచన ఇవాన్ మనస్సులో నెమ్మది లేకుండా చేసింది. ఒకసారి ఇంటి చుట్టూ తిరిగి వస్తాను అనుకొని ఇంటి వెనుక వైపుకు నిశ్శబ్దంగా నడిచాడు.

పశువుల కొష్టాం వద్దకు వచ్చాడు. తన గుండె కొట్టుకొనే శబ్ధం తనకు వినబడుతుంది. శబ్దం లేకుండా వెనుక ప్రక్కకు వస్తుంటే నాగళ్ళు పెట్టిన చోట ఏదో కదలిన శబ్ధం వినబడింది. ఇవాన్ గుండె వేగంగా కొట్టుకొన్నది. చీకట్లో ఏమి కనబడకపోయినా అలా చూడడం ప్రారంభించాడు. కండ్లు చీకటికి అలవాటు పడిపోయాయి.

ఎవరో ఓ వ్యక్తి చేతిలో గడ్డి పట్టుకొని ఉన్నాడు. అగ్గిపెట్టె గీచి గడ్డికి ముట్టించాడు. అంతా వెలుతురు. ఆ వ్యక్తి వీపు తన వైపు ఉన్నది. ఇవాన్ ఆ వ్యక్తిని గట్టిగా చేతులతో బంధించాడు. అతను గోర్డే. అతను చేతిలోని మండుతున్న గడ్డిని క్రిందపడేసి ఒక్క ఉదుటున ఇవాన్ చేతిలోనుండి తప్పించుకొని పరుగెత్తాడు. ఇవాన్ నేలపై మండుతున్న గడ్డిని ఆర్పివేయాలని, లేకుంటే ఇల్లు తగలబడుతుందని అనుకొనినప్పటికి గోర్డే వెంటపట్టాడు. గోర్డే తన ఇంటివెనుక తలుపు దగ్గరకు వచ్చాడు. ఇవాన్ వేగంగా వచ్చాడు. అతని తలమీద ఏదో బలమైనది పడ్డది. కండ్లు బైర్లు కమ్మాయి. కొంచెం ఊగి క్రిందపడిపోయాడు. మరలా తలమీద ఏదో పడ్డది. చాలా నొప్పి. కానీ అరవలేకపోయాడు. తల త్రిప్పి చూసాడు. తన పశువుల కొష్టాం పూర్తిగా కాలిపోయింది. ముందు ఇల్లు కాలడం ప్రారంభమైంది. జనం మూగారు. అరుస్తున్నారు. తన పెద్ద కుమారుడు తన తండ్రిని ఎత్తుకొని వెళ్తున్నాడు. ఇవాన్ చిన్నగా నడుస్తూ కాలుతున్న ఇంటిలోకి వెళ్ళాడు. అందరు అరుస్తున్నారు. తనమీద ఏదో మండుతూ పడింది. తను పడిపోగా ఎవరో వచ్చి ఎత్తుకున్నారు. ఇవాన్ గడ్డం, తల వెంట్రుకలు కాలిపోయాయి. గోర్డే ఇల్లు కూడా మంటల్లో ఉంది. ఇంట్లో నుండి మనుష్యులు బయటికి వచ్చారు. పశువులను తప్పించారు. కోళ్ళు కాలిపోయాయి. గోర్డే ఇల్లు కూడా పూర్తిగా కాలిపోయింది. ఇంకా కొందరి ఇండ్లు కాలిపోయాయి.

ఎవరో వచ్చారు. "ఇవాన్! నీ తండ్రి చనిపోతున్నాడు. ఊరి పెద్ద ఇంట్లో పండుకొని ఉన్నాడు. నిన్ను రమ్మన్నాడు" అని చెప్పారు.

"నా తండ్రి ఎవరు? వీరంతా ఎవరు?" అన్నాడు.

ఈ అపాయములో అతనికి మతి చెదిరింది అను కొన్నారు. కొంచెంసేపటికి చిన్నగా లేచి గ్రామపెద్ద ఇంటికి వచ్చాడు. తండ్రి చేతిలో కొవ్వొత్తి ఉన్నది. చనిపోయే వాళ్ళ చేతిలో కొవ్వొత్తి పెడతారు. తండ్రి ఇవాన్‌ని దగ్గరగా రమ్మని సైగచేశాడు. "నాయనా! ఈవిధంగా జరుగకముందే దీనిని తప్పించమని చెప్పాను. ఇంతకి నిప్పు ఎవరు పెట్టారు?" అని అన్నాడు.

"వాడే – వాడే – వాడు నిప్పుపెడుతుంటే నేను పటు కున్నాను. వాడు గడ్డికి నిప్పుపెట్టాడు. ఆ నిప్పును ఆర్పివేయ కుండా నేను వాడి వెంట పరుగెత్తాను. అది నేను ఆర్పివేసుంటే ఇలా జరిగేది కాదు" అన్నాడు.

'ఇవాన్! మరణం నా వద్దకు చాలావేగంగా వస్తోంది. నేను చనిపోతాను. నువ్వు కూడా కొంతకాలానికి చనిపోతావు. ఇంతకి 'పాపి' ఎవరు?" అన్నాడు.

ఇప్పుడు ఇవాన్‌కి పూర్తిగా అర్థమవుతుంది. తనెంత బుద్ధిలేనివాడో తెలుసుకున్నాడు. మోకాళ్ళ మీద కృంగి తండ్రి పాదాలమీద పడ్డాడు. "నాయనా! నన్ను క్షమించు! యేసుప్రభువు పేర నన్ను క్షమించు! నేను దేవుని యెదుటను, నీ ఎదుటను పాపిని" అన్నాడు.

తన ఎడమచేతిలోకి కొవ్వొత్తిని కుడిచేతిలో నుండి మార్చుకొని కుడిచేత్తో కుమారుని నొసలు స్పృశిస్తూ శిలువ గుర్తు వెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడు గాని బలహీనత వలన అలా చెయ్యలేకపోతున్నాడు. "ప్రభువా నీకు స్తోత్రము! ప్రభువా నీకు స్తుతి!" మూసుకుపోతున్న కండ్లతో ఇవాన్‌ని చూస్తూ "ఇటు చూడు నాయనా!" అన్నాడు.

"ఏంటి నాయనా?" అన్నాడు ఇవాన్.

"ఇప్పుడు నీకు ఇల్లు లేదుకదా!" అన్నాడు. 'నిదేవుని ఆజ్ఞకి లోబడి జీవించు. నీవు సంతోషంగా జీవించి వృద్ధిలోకి వస్తావు. దీవించబడతావు". కొంచెంసేపు మౌనంగా ఉండి చిన్నగా నవ్వి "ఈ విషయంలో మౌనంగా ఉండు. ఈ గ్రామానికి నిప్పు ఎవరు పెట్టారో ఎవరికి చెప్పవద్దు. నీ పొరుగువాని పాపమును నువ్వు క్షమించు. యేసుప్రభువు నీ పాపములు క్షమిస్తాడు. ప్రభువు మీ ఇద్దరిని దీవించును గాక!" అని, తన చేతిలోని కొవ్వొత్తిని రెండు చేతులతో పట్టుకొని కండ్లు మూసుకొని ప్రాణం విడిచాడు.

ఇవాన్ తండ్రి యొక్క మాటప్రకారం గోర్గే గురించి గ్రామమునకు నిప్పుపెట్టిన సంగతి ఎవరికి చెప్పలేదు. చిన్నగా తన శత్రువు మీద కోపం పూర్తిగా పోయింది. ఎక్కువ తప్పు తనదే అనుకొనేవాడు. ఇవాన్ తన సంగతి ఎక్కడా చెప్పకపోవడం చూసి గోర్గే చాలా ఆశ్చర్యపోయాడు. మొదట్లో ఇవాన్‌ను చూసి చాలా భయపడేవాడు. ఆ ఇద్దరు పొరుగువారు తగువులాడు కోవడం మానేశారు. కుటుంబ సభ్యులు వారిని అనుసరించారు. వారు క్రొత్త ఇండ్లు కట్టుకొనే టప్పుడు ఇద్దరు ఒకే ఇంట్లో నివశించారు.

చనిపోతూ తన తండ్రి చెప్పిన మాటలు ఇవాన్ జ్ఞాపకము చేసుకొనేవాడు. 'నిప్పును ఆదిలోనే ఆర్పివేయుము' తనకి ఎవరైనా కీడు చేస్తే ప్రతీకారం ఆలోచించేవాడు కాదు. తనని అనుసరించి నడుచుకోమని ఇంట్లోవారికి చెప్పేవాడు. ఇవాన్ ఇప్పుడు క్రొత్త వ్యక్తి. అతను సమాధానముగా జీవించి అభివృద్ధి చెందాడు.

**కనుక మనందరము సమాధానముతో జీవించాలంటే ఇతరుల యెడల ప్రేమ, కనికరము కలిగి ఉండాలి.**

# ఆలేషా - కుండ

**ఆలేషా అందరిలో చిన్నవాడు.** ఆలేషాను కుండ అని పిలుస్తారు. ఎందుకంటే – ఒకసారి వాళ్ళ అమ్మ ఓ కుండను చర్చిలో పనిచేసే ఒకతనికి ఇచ్చి రమ్మంది. అయితే ఆలేషా ఆడుకుంటూ వెళుతూ దారిలో కుండను పగులగొట్టాడు. అప్పుడు వాళ్ళ అమ్మ బాగా కొట్టింది. ఆ రోజునుండి తోటి పిల్లలు ఆలేషా అనకుండా 'కుండ' అని పిలువసాగారు. ఆలేషా సన్నగా పలచగా, దిబ్బముక్కు, విసనకర్ర లాంటి చెవులు – అతని ముక్కును చూస్తే కొండమీద కూర్చున్న కుక్కలాగా అనిపిస్తుందని పిల్లలు ఏడిపించేవారు. అతను బడికి వెళ్ళేవాడు కాని చదువు అతనికి గిట్టలేదు. అంతేకాక ఇంట్లో అతను చాలాపనులు చేయవలసి ఉన్నందున చదువుకోవడానికి సమయం ఉండేదికాదు. అతని అన్న పట్టణంలో ఓ వ్యాపారి వద్ద పనికి కుదిరినందు వలన ఆలేషా చాలా చిన్న వయసు నుండి తన తండ్రికి సహాయపడు తుండేవాడు.

అతను ఆరు సంవత్సరాల వయస్సప్పుడే ఆడ పిల్లలతో కలిసి గడ్డి బీటెలో ఉన్న ఆవులను, గొఱ్ఱెలను గమనించి చూస్తుండేవాడు. కొంచెం పెద్ద అయిన తర్వాత రాత్రింబవళ్ళు గుఱ్ఱాలను చూస్తుండేవాడు. అతనికి పన్నెం డేండ్లు వచ్చేసరికి నాగలి పట్టడం, బండి నడపడం నేర్చు కున్నాడు. అతని దగ్గర నేర్పు ఉన్నది. కానీ తగిన శక్తి అతని నేర్పుకు సహాయ పడలేదు. తోటిపిల్లలు అతనిని ఎగతాళి చేస్తే వారిని చూసి నవ్వేవాడు లేకపోతే మౌనంగా నిలుచుండేవాడు. వాళ్ళ నాన్న ఎప్పుడైనా బాగా తిడుతుంటే కర్రలాగా నిలబడిపోయి ఆయన తిట్లు వింటుంటేవాడు. ఆయన తిట్టడం ఆగినప్పుడు ఓ నవ్వు నవ్వి మరలా పనిలో దిగేవాడు.

అతనికి పందొమ్మిది సంవత్సరాల వయసు వచ్చి నప్పుడు వాళ్ళ అన్నను సైన్యంలోకి తీసుకున్నారు. అప్పుడు అతని తండ్రి అతనిని పట్టణం వ్యాపారస్తుని దగ్గరకు తీసుకొనివెళ్ళి సామాను మోసే పనిలో పెట్టాడు. అతనికి వాళ్ళ అన్న ధరించిన పాత బూట్లు ఇచ్చారు. అతని తండ్రి

వేసుకొనే పాతకోటు, తలమీదకు ఓ టోపీ ఇచ్చి, అతనిని పట్టణం తీసుకొని వెళ్ళారు. దుస్తులు, బూట్లు, టోపి ధరించి ఆలేషా చాలా సంతోషించాడు. కాని ఆ వ్యాపారికి ఆలేషా నచ్చలేదు.

"నువ్వు అతని అన్నకు మారుగా మంచి కుర్రాడ్ని తెస్తావను కున్నాను. కాని ఇతనిని తెచ్చావు. ఇతను ఇక్కడ ఎలా పనికి వస్తాడను" కున్నావు? అన్నాడు ఆ వ్యాపారి.

"ఇతను అన్ని పనులు బాగా చేస్తాడు. గుఱ్ఱాలను చూస్తాడు. బండి కూడా నడుపుతాడు" అన్నాడు తండ్రి. "అలాగా! అయితే అతను ఎలా పనిచేస్తాడో చూద్దాం!" అన్నాడు వ్యాపారి.

వ్యాపారి కుటుంబము చిన్నదే! అతని భార్య, అతని తల్లి, పెండ్లయిన కుమారుడు ఉన్నాడు. అతను అంతగా చదువుకోలేదు. తన తండ్రి వ్యాపారం చూసేవాడు. మరొక కొడుకు హైస్కూలు వరకు చదివాడు. కాలేజిలో చేరాడు. కాని అక్కడనుండి అతనిని తొలగించారు. అందువల్ల ఇంట్లోనే ఉంటాడు. ఒక కుమార్తె ఉన్నది. బడికి వెళ్తున్నది. మొదట్లో వీళ్ళందరికి ఆలేషా అంటే ఇష్టపడలేదు. కాని అతని బాగా ఉపయోగించు కోవడం నేర్చుకున్నారు. అతని అన్నకంటే బాగా పనిచేస్తున్నాడు అనుకున్నారు. అతను అలుపులేకుండా వారు చెప్పిన పనులన్నీ త్వరగా ముగించేవాడు. అందువలన అన్ని పనులు అతనే చేయ వలసి వచ్చింది. ఇంటివారే కాక ఇంట్లో పనిచేసేవారు కూడా ఆలేషాకి పనులు చెబుతుండేవారు.

ఆలేషా పాతబూట్లు చినిగిపోయి సగం పాదం బయటవుండేది. ఓ రోజు వ్యాపారి అది గమనించి కొత్త బూట్లు తెప్పించాడు. ఆలేషా చాలా సంతోషించాడు. కాని తన తండ్రి జీతం కొరకు వచ్చినప్పుడు ఈ డబ్బులు తగ్గించి ఇస్తే తండ్రి కోపపడతాడని భయపడ్డాడు. అనేకరకమైన పనులు చేస్తూ భోజనమునకు ఆలస్యంగా వెళితే వంటమనిషి తగవులాడేది.

పండుగలు వస్తే ఇంట్లోవాళ్ళు ఏదైనా కొంతడబ్బు ఆలేషాకి ఇచ్చేవారు. వాటితో ఓ చక్కని ఎర్రకోటు కొనుక్కున్నాడు. అది చాలా అందంగా ఉంది.

అలేషాకి ప్రార్థన చెయ్యడం తెలియదు. వాళ్ళ అమ్మ చిన్నప్పుడు నేర్పించిన ప్రార్థన మరచిపోయాడు. ప్రతి రోజు ఉదయం, సాయంకాలం ప్రార్థన చేసుకునేవాడు. చేతులు పట్టుకొని మోకరించి ప్రార్థించేవాడు.

ఇలా రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. అప్పుడు ఓ సంఘటన అతని హృదయాన్ని కదిలించింది. అదేమంటే ఇంట్లో అందరూ అన్నిపనులూ అతనితో చేయించుకోవ డానికి పిలుస్తుండేవారు. కానీ ఆ ఇంట్లో ఒకే ఒక వ్యక్తి తనను అభిమానిస్తుంది అని తెలుసుకున్నాడు. ఆమె ఉస్టీనియ! ఇంటి వంటమనిషి. ఆమె యవ్వనస్తురాలు. తల్లి దండ్రులు లేని అనాథ. అలేషా వలెనే ఇంట్లో కష్టపడి పని చేసేది. తన అవసరాలు ఏవో గమనించి సహాయ పడు తుందని తెలుసుకున్నాడు. తన కష్టాలు చూసి కన్నతల్లి బాధపడేది. అది సహజమే కదా అనుకొనేవాడు. కానీ ఉస్టీనియ పూర్తిగా తనకు సంబంధములేని అమ్మాయి. తన కొరకై బాధపడడం అతనికి క్రొత్తగా అనిపించింది. ఆలేషాకి ఆమె ఏదైనా పెడితే, అతను తింటుంటే ఆలేషాని చూస్తువుండేది. ఆమెను చూసి ఆలేషా నవ్వితే ఆమె కూడా నవ్వేది సిగ్గుపడుతూ. ఉస్టీనియ పేరు తలుచుకుంటేనే ఆలేషా హృదయము హాయిగా ఉండేది. ఉస్టీనియ అతని గుడ్డలు చినిగినప్పుడు కుట్టేది. ఆహారం దాచిపెట్టి పెట్టేది. ఒక్కోసారి ఉస్టీనియ ఆలోచనలు తన పనికి అంతరాయం కలిగిస్తా యేమోనని భయపడేవాడు.

ఉస్టీనియతో కలసి చాలాపనులు చేస్తుండేవాడు. ఉస్టీనియ తన సంగతంతా చెప్పేది. ఆలేషా వినేవాడు. తన తండ్రి, తల్లి చనిపోతే తన అత్త ఇక్కడికి తీసుకొని వచ్చింది. ఉస్టీనియ జీతం అత్త తీసుకొనిపోతుంది.

ఇంటి యజమాని కొడుకు ఒకటి రెండుసార్లు తనతో చనువుగా ప్రవర్తిస్తే తను ఎలా అతనిని ఆపిందో చెప్పింది. సాధారణంగా పట్టణాల్లో పనిచేసేవారు ఇంటి పనులు చేసే అమ్మాయిలను పెండ్లి చేసుకుంటారని చెప్పింది. మీ తల్లిదండ్రులు నీకు పెండ్లి చెయ్యరా?" అని అడిగింది.

"అయితే ఆలేషా నేను పల్లెటూరి అమ్మాయిని పెండ్లి చేసుకోను" అని చెప్పాడు. **(సశేషం)**

“ఎందుకు అలా అన్నావు?” అన్నది.

“నేను నిన్ను పెండ్లి చేసుకుంటాను, నీకిష్టమేనా?” అన్నాడు.

“నీతోనా? పెండ్లా? ఆలేషా – కుండ” అని తన చేతిలో ఉన్న గుడ్డతో నవ్వుతూ ‘కొట్టి’ “అవును, నిన్నెందుకు చేసుకోకూడదు?” అన్నది.

ఒకరోజు అతని తండ్రి వచ్చాడు. ఇంటి యజమానురాలికి ఉస్టీనియకి పెండ్లి చెయ్యడం ఇష్టంలేదు. “రేపు పిల్లతల్లి అయితే ఉస్టీనియతో మనకేమిపని?” అన్నది.

వ్యాపారి ఆలేషా తండ్రికి జీతం డబ్బులు ఇచ్చాడు. “అబ్బాయి ఎలా ఉన్నాడు?” అని యజమానిని అడిగాడు.

“అంతా బాగానే ఉన్నది, కానీ ఈమధ్య అతను మా వంటమనిషి తో చనువుగా ఉండి ఆమెను పెండ్లి చేసుకోవాలనుకుంటున్నాడు. మాకు ఇష్టంలేదు. పెండ్లయిన పనివారితో మాకేంటి? నేను సమ్మతించనన్నాడు.”

‘‘మీరు ఆ విషయం వదిలేయండి. నేను చూసుకుంటాను అన్నాడు” తండ్రి.

వంటగదికి వెళ్ళి “నీవెందుకు ఇలా చేస్తున్నావు? నీ పెండ్లి విషయం ఇంకా సమయం ఉంది. సమయము వచ్చినప్పుడు ఓ మంచి అమ్మాయిని చూసి పెండ్లి చేస్తాను కాని, ఇలా ఇండ్లలో పనిచేసే అమ్మాయిని కాదు” అన్నాడు. ఆయన ఇంకా చాలా చెప్పాడు. స్థంభంలాగా నిలబడి అంతా విన్నాడు. ఆయన వెళ్ళిపోతుంటే – “సరే! ఆ విషయం వదిలేస్తాను” అన్నాడు. తండ్రి వెళ్ళిపోయిన తర్వాత ఉస్టీనియతో “అంతా విన్నావుకదా! ఇక లాభంలేదు, అంతే!” అన్నాడు. ఉస్టీనియ చాలా ఏడ్చింది.

ఆలేషా నిట్టూర్చాడు. “అంతే, వాళ్ళు ఎలా చెబితే అలా చెయ్యాల్సిందేగా!” అన్నాడు.

ఓ సాయంకాలము తలుపులు వేస్తుంటే యజమానురాలు వచ్చింది. ‘‘నీ ఆలోచనలు ఆగిపోయాయా? మీ తండ్రి చెప్పినట్లుగా వినాలనుకొంటున్నావా?” అన్నది.

“ఓ! తప్పకుండా ఆయన చెప్పినట్లే చేస్తాను” అని నవ్వి ప్రక్కకి వెళ్ళి చాలాసేపు ఏడ్చాడు.

అప్పటినుండి ఆలేషా ఉస్టీనియతో మాట్లాడడం మానివేశాడు. తన పనులేవో అవి చూసుకుంటు ఉండేవాడు.

ఒకరోజు ఇంటిమీదకు ఎక్కి అక్కడ పేరుకు పోయిన మంచునంతా క్రిందికి నెట్టివేస్తున్నాడు. చివరిలో అతని కాలుజారి ఇంటిమీదనుండి క్రిందపడ్డాడు. అతను మంచు మీద పడలేదు కాని తలుపుకు ఉన్న ఓ ఇనుపమేకు మీద పడ్డాడు. ఉస్టీనియ పరుగెత్తుతూ వచ్చింది. ఆమెతో ఇంటి అమ్మాయి కూడా వచ్చింది.

“నీకు దెబ్బ తగిలిందా ఆలేషా?” అన్నది ఉస్టీనియ.

“అబ్బే ఏమీ తగులలేదు. ఇదెంత?” అని నవ్వుతూ పైకి లేవబోయాడు. అతనిని ఆస్పత్రికి తీసుకొనివెళ్ళారు. డాక్టరు వచ్చి “నీకు ఎక్కడ ఎక్కువ నొప్పిగా ఉన్నది?” అన్నాడు.

“నా శరీరం అంతా నొప్పిగానే ఉన్నది” అని నవ్వుతూ – “మా యజమానికి పనులు ఆగిపోతాయి. ఆయన బాధపడతారు. మా తండ్రి కోప్పడతారు” అన్నాడు.

ఆలేషా రెండురోజులు మంచంమీద ఉన్నాడు. మూడవరోజు పాస్టరు కొరకు కబురుచేశారు.

“నీవు నిజంగా చనిపోతావా?” అన్నది ఉస్టీనియ.

“అవును, అంతే అనిపిస్తోంది ఉస్టీనియా! ఎవరైనా పోవలసినదే కదా! అయినా నీకు నేను చాలా కృతజ్ఞుడను. నీవు నా యెడల సంతోషంగాను, ప్రేమగాను ఉన్నావు. మన పెండ్లికి ఒప్పుకోకపోవడం మంచిదయింది. అదే జరిగితే మనం ఎక్కడ ఉండేవాళ్ళము? మనం పెండ్లి చేసుకోకపోవడం మంచిదే! ఇప్పుడు ఉన్నట్లే ఉండాలి” అన్నాడు.

పాస్టరు వచ్చాడు. ఆయన చేతులు ఆలేషా గుండెమీద పెట్టి ప్రార్థించి “ఇది మంచిదే నీవు అందరికీ సహాయం చేసి ఎవరిని నొప్పించకుండా బ్రతికావు” అన్నాడు.

ఆలేషా కొద్దిగానే మాట్లాడాడు. “నాకు దప్పిక అవుతుంది” అని చెప్పాడు. దేని విషయమో అతను ఆశ్చర్యపోతున్నట్లు కనిపించాడు. అలానే ఆశ్చర్యమైన సంగతులు చూస్తున్నట్లుగా ఉన్నాడు.

**తర్వాత అటుప్రక్కగా తిరిగి చనిపోయాడు.**

# క్రైస్తవులు భయపడతగునా? 7

మనుష్యులు గ్రహాంతర జీవులు అనె అబద్ధానికి ఎందుకు లోబడుతున్నారు? ఎందుకంటె వారు సత్యాన్ని నమ్మరు. బైబిలును చదివి మానవ చరిత్ర క్రమాన్ని గుర్తించి సత్యాన్ని గ్రహింపక దేవుని సృష్టిక్రమాన్ని తృణీకరిస్తారు. దీని కారణంగా మానవులు సాతాను మోసపు భ్రమలో పడుటకు దేవుడు అనుమతిస్తాడు. ఈ మోసము జరుగుతుందని అయితె క్రీస్తు విరోధిని, అబద్ధ ప్రవక్తను వ్యతిరేకించాలి. ప్రకటన గ్రంధంలో ప్రవచనసారంగా వ్రాయబడింది. అంత్యదినాల్లో మోసము అనేది సాతాను ముఖ్య ఆయుధంగా వాడు ఉపయోగిస్తాడు.

యేసుప్రభువు ఒలీవల తోటలోని చర్చలో తెలిపాడు. ఎవడును మిమ్మును మోసపరచకుండా చూచుకొనుడి. (లూకా 21:8) అనె మాటతో ఆయన ప్రారంభించాడు. ఈ బోధలో **"మోసము"** అనే మాట నాలుగుసార్లు ఆయన వాడాడు (మత్తయి 24)

యూరప్‌లో లక్షలమంది క్రైస్తవులు సంఘాన్ని వదిలివెళ్ళారు. దీనికి కారణం దార్విన్ తప్పుడు సిద్ధాంతం. నేడు యూరప్‌లో కొద్దిమంది క్రైస్తవులు ఉన్నారు. నేడు ఈ ప్రాంతం సువార్త చెప్పబడవలసిన ప్రాంతంగా మారిపోయింది. ఒకప్పుడు క్రైస్తవ్యానికి కోట్లలో ఉన్న ప్రాంతంలో నేడు రెండు శాతం మంది యూరోపియన్లు మాత్రమే సంఘానికి హాజరవుతున్నారు. క్రైస్తవ్య స్వధర్మ త్యాగమే పరిణామక్రమ సిద్ధాంతం అని చెప్పవచ్చు. ఇది కేవలం యూరప్‌కు మాత్రవే పరిమితం కాదు. ప్రపంచవ్యాప్తంగా జరిగింది. దేవుళ్ళ వలె మారటం అనే నమ్మకం. గ్రహాంతర వాసుల సిద్ధాంతాలకు వేరులు పరిణామక్రమ సిద్ధాంతం లోనివే. కాబట్టి పాత పాట క్రొత్త రాగంతో పాడినట్లు గ్రహాంతర రక్షకుడు వచ్చి అతను ఇచ్చే ముద్ర (శరీరంలోకి ప్రవేశపెట్టే ఒక పరికరం) పొంది మరొక క్రొత్త లోకంలోకి వెళ్తాము అనేది ఉన్నది.

**అంత్య దినములలో సాతానుని ప్రణాళిక :**

పరిణామక్రియ సిద్ధాంతంలోనే సాతానుని అంత్య దినముల ప్రణాళిక ఉన్నది. వేరే గ్రహాంతర జీవుల ద్వారానే ఈ భూమిపై మానవుల ఉనికికి జీవం పడిందని ఒక హేతువాద భావాలు కల శాస్త్రవేత్త పేర్కొన్నాడు. ఈ సిద్ధాంతం జీవ పరిణామ క్రియ సిద్ధాంతంగా (పాన్స్‌పెర్ మియ) గుర్తించబడింది. మనకు భిన్నమైన జీవముతో కూడిన జీవులు ఈ విశ్వంలో ఉన్నాయని, ఇతర గ్రహాలలో నివశించెవారు మన కంటె నాగరికత, బహుశా మనకంటె స్వచ్ఛమైన నైతిక విలువలు కలిగినవారని ఈ పరిణామ క్రియ సిద్ధాంతం నమ్మేవారు చెప్తుంటారు. మానవుని క్రియలకు కారణమైన పాపము రక్షణకు ముందు క్షమింప బడాలి అనె బైబిలు దృష్టికి వ్యతిరేకముగా పై ప్రతిపాదన విబేధిస్తున్నది.

సాతానుని మోసాన్ని ప్రజలు బాగా అర్ధం చేసుకోవటానికి సినిమాల ప్రభావం ఎక్కువగా ఉంది. మనము మన సమస్యల నుండి గ్రహాంతర రక్షకుడి సహాయంతో బయట పడతాము. మనకు పశ్చాత్తాపం అవసరం ఉండదు అనే ఆలోచనలకు ఈ సినిమాలు పెద్ద పీఠ వేస్తున్నాయి. అపవాది ప్రణాళిక చురుకుగా ఉండి తొందరగా పనిచేయచూస్తుంది. ప్రపంచ ఐక్యమతము - పోప్ ఫ్రాన్సిస్? శిరస్సుగా తన ఆశీస్సులు ఇవ్వడమే.

ఈ ప్రపంచ ఐక్యమతము ఒక వ్యక్తి ఆధీనంలో ఉంటుంది. అతడే అబద్ధ ప్రవక్త. గ్రహాంతర వాసులు మనకు సహాయం చెయ్యడానికి వచ్చేవారని, వారు మరొక గొప్ప స్థితిలోకి తీసుకొనివళ్తారు అనే అపవాది అబద్ధానికి అనేక మతాలలోనుండి వచ్చిన వారిని బలి పశువులుగా చేసే గూఢ సిద్ధాంతం ఈ ఐక్య మతం కలిగియుంటుంది. క్రైస్తవ్యానికి బయట ఉండే మతాలన్ని మహమ్మదీయులు సైతం ఆత్మీయ గురువుల యందు ఉండె ఆత్మీయ స్థితిని నమ్ముతారు.

సంఘాలలో యోగ, ధ్యానము మరియు తూర్పు దేశ మతాచారాలు అడుగుపెట్టడానికి న్యూయేజ్ మూమెంట్ సహకరిస్తుంది. మనము మన ఆత్మీయ స్థితిని

పెంచుకోగలము. ఎంత అంటె దేవుళ్ళులాగ శక్తి గలవారమని చెప్పే ఆలోచనలకు ఊతమిస్తున్నాయి. ఎవరైన శ్రమలను చూడకుండా ఉండగలరా? ఈ న్యూవేజ్ అవును అని చెప్తుంది. అసలు సిసలు ముప్పు గ్రహాంతర రక్షకుని ప్రవేశంతో ఏర్పడుతుంది. ఎవరైతే రెప్పపాటులో దేవుళ్ళుగా మారాలని ఇష్టపడతారో వారు రక్షకుని ముద్రని లేదా చిప్‌ని ధరించాలి. అప్పుడు ఇక వీరికి కష్టపడే పని ఉండదు. పౌలు దీనిగురించి థెస్సలోనీకయులకు వ్రాసిన పత్రికలో బయలుపరిచాడు.

భవిష్యత్తులో క్యారెట్ మరియు చక్కెర పాకం ( దండము ) వచ్చినపుడు జీవము, మరణము ఏది కావాలో ఎన్నుకొనే అవకాశం ప్రజలకు వస్తుంది. వారు ముద్రను స్వీకరించి నరకానికి పోవచ్చు లేక తృణీకరించి పర లోకానికి పోవచ్చు. మహాశ్రమల కాలంలో ఎవరైతె ముద్రను తిరస్కరిస్తారో క్రీస్తు విరోధి వారిని చంపుతాడు. క్యారెట్ అంటె మానవుడే దేవుడు. చక్కెరపాకం  అనగా నిత్యనరకము.

## బింకములాడే గిబియోనీయులు :

గ్రహాంతరవాసులు ఎంతో దూరంలో లేరు. వారు మనము ఇంకను ప్రవేశింప అనుమతిలేని లోకంలో మనచుట్టూ పరిభ్రమిస్తుంటారు. అయితె వారు అక్రమంగా మానవలోకంలోకి ప్రవేశిస్తు బయటకు వెళ్ళి ద్వి వాతావరణ స్థితిలో ఉంటుంటారు. యేసు ప్రభువు కూడా ద్వి వాతావరణ వ్యక్తే. ఆయన కనబడి, మాయమై పోయే సంఘటన కలదు. తన శిలువ సంఘటన తరువాత చెదిరి పోయిన శిష్యులను ధైర్యపరచడానికి ఆరోహణమై పోయే ముందు ఇది జరిగింది. వాగ్దాన భూమిలోకి ప్రజలను నడిపించె యెహోషువ మోసపోయినట్లు – ఈ గ్రహాంతర వాసులు తాము ఖగోళంలో వేరే గ్రహాల నుండి వచ్చిన వారని ఇక్కడి వారికి సంబంధంలేదని మోసపరుస్తారు.

ఇశ్రాయేలీయులు యెరికోను నాశనం చేసినట్లు తమను నాశనం చేస్తారని భయపడిన గిబియోనీయులు కుయుక్తితో యెహోషువతో మోసపూరిత నిబంధన – రద్దు చేయలేని నిబంధనను చేసుకున్నారు. ఇశ్రాయే లీయుల పాళెములోకి వెళ్ళి ముందు గిబియోను పెద్దలు మురికి వస్త్రాలు ధరించుకొని అనేక దినాలనుండి ప్రయాణం చేస్తున్నవారివలె, అలసియున్న వారివలె నటించారు. వారు ప్రయాణం చేసి గిబియోను ఇశ్రాయేలీయులు ఉన్న గిల్గాలుకు 17కి.మీ. దూరం అయినా తాము చాలా దూరం నుండి ప్రయాణించిన వారివలె నటించారు.

తాము భవిష్యత్తులో కనానులోని యోధులతోటి పోరాడేటపుడు మిత్రబృందాలు కూడా అవసరమవు తాయన్న అవిధేయతతో యెహోషువ వారితో ఒడంబడిక చేసుకున్నాడు. ఇశ్రాయేలీయులు అరణ్యంలో ఉన్నపుడు యెహోవా చేసిన క్రియలు చూచిన యెహోషువ ఎందుకు ఇలా ఆలోచించారో!? మనుష్యుని భయము వానికి ఉరి వంటిది. అయితె యెహోవా యందు నమ్మికయుంచువాడు సురక్షితంగా ఉండును. (సామె 29:25)

వచ్చిన వారితో ఇశ్రాయేలీయులు సంధి చేసుకొనిన తరువాత వారు కనానును స్వాధీనం చేసుకుంటు గిబియోను వచ్చినపుడు వారిని నాశనం చేయలేదు. ఎందుకంటె నిబంధన మీరిన శాపం వీరిమీదకు రాకూడదు కాబట్టి (యెహో 9:20). ఇదే విధమైన మోసపూరిత సంధి జరుగుట మనం చూస్తాము. కాబట్టి విశ్వాసులు జాగ్రత్త.

## దేవుని ఎదుర్కొనుటకు సాతానుని ఆఖరి పోరాటం :

సాతాను ఈ సంకరజాతిని ఎందుకు పెంచాలను కుంటున్నాడు? గ్రహాంతర రక్షకుడి మాయకొరకు వాడికి సైన్యం కావాలి. తనను వెంబడించిన అత్యధిక దూతల కంటె ఎక్కువైన సైన్యం తయారు చేసి ఈ భూమి కొరకై జరిగే యుద్ధంలో పరలోక సైన్యంతో తలపడాలని వాడి ఆలోచన. ఆకాశంలో నుండి వాడిని పడద్రోసినపుడు గొప్ప యుద్ధం జరుగుతుందని ప్రకటన 12వ అధ్యా యంలో చెప్పబడింది. దానియేలులో వ్రాయబడిన ఆఖరి వారపు సమయం గురించి వాడికి బాగా తెలుసు. వారు దేవుని ప్రణాళిక గురించి చదువగలడు. అర్థం చేసుకో గలడు. ఏడు సంవత్సరాల మధ్యలో వాడికి సంభవింప బోవు విషయాలు ఎరిగినవాడై అర్‌మెగిద్దోను దగ్గర పరలోక సైన్య సమూహము, యేసును ఎదుర్కొనుటకు సాధ్యమైనంత పెద్ద

సైన్యాన్ని తయారుచేస్తున్నాడు.

20వ శతాబ్దపు మధ్యలో కొన్ని లక్షల సార్లు గ్రహాంతర వాసులు భూమిని సందర్శించ దాఖలాలు కలవు. వీరి రాక సంకరజాతిని నెలకొల్పటమే. వీరి బారిన పడిన అనేకమంది ఒకేమాట చెప్పసాగారు. వారిని చెరపట్టిన వారిని పురుష శుక్రణాలు, స్త్రీ అండాలు అవసరం అని. ఎందుకు? సంకరజాతి మనుష్యుల సైన్యం నెలకొల్పడానికే! ఈ సంకరజాతికి తోడు బహుశా యోవేలు 2, ప్రకటన 9లో చెప్పబడిన మిడుతల గుంపు – ఇవి మానవుల శాస్త్ర పరిశోధన ద్వారా రూపొందించబడిన హైబ్రేడ్ మిడుతలు. మానవులకు హానిచేయడానికి సాతనుకు సహాయం చేయును. దేవుడు ఒకని తీర్పులోనికి నడుపునపుడు మనుష్యుల దష్టత్వ మును మరియు అపవాది దుష్టత్వమును ఆయన ఉపయోగించును. కనుక మహా శ్రమలలో సాతానుని భయంకర మిడుతల సైన్యాన్ని దేవుడు సత్యాన్ని నమ్మని వారికొరకు తీర్పు తెచ్చె ఆయుధంగా వాడుతాడు.

అపవాది ఈ సంకరజాతిని పెంపొందించుటకు దేవునికి వ్యతిరేకంగా ఎందుకు పోరాడాలి? వాడు ఏం కోల్పోతున్నాడు? తన స్థానాన్ని నిలుపుకోవడానికి అలాగే యేసు ఈ భూమిని స్వాధీనం చేసుకోకుండా అడ్డుకోడానికి ఇదే ఆఖరి అవకాశం. తన దుస్థితికి కారణం మానవుడు కాబట్టి మానవులంటె వాడికి ద్వేషం. వాడు మానవజాతిని తన ఆలోచనలతో కళంక పరచి, తద్వారా కోట్లమంది తన ముద్రను స్వీకరించి తనను ఆరాధిస్తారనె అంశంలో సంతోషిస్తుంటాడు. దేవుని వలె ఆరాధింపబడాలి అనేది వాడి జీవితకాల స్వప్నం. ఈ లోకానికి తన క్రీస్తు విరోధిని పరిచయం చేసినపుడు దానిని సాధించుకుంటాడు.

## జన్యుమార్పు పొందినవారు రక్షింపబడరు :

ఎవరైతె సాతానుని ముద్రను (చిప్) పొందుకుంటారో వారు వాని పొత్తు అవుతారు. కనుక వారికి రక్షణ ఉండదు. సంకరజాతి అంటె విభిన్న జీవుల కలయికతో జన్మించినవారు. ఈ పద్ధతిని సాతాను ఆదికాండములో ప్రారంభించి దీని ద్వారా ప్రకటనలో దేవుని ఎదుర్కోవాలని వాడి ప్రయత్నం. ప్రకటనలో చెప్పబడిన క్రీస్తు విరోధి అపవాది స్వభావాన్ని ఈ ముద్ర ద్వారా వారి లోపలకు ప్రవేశపెట్టినపుడు వారి సంపూర్ణ మానవత్వం కోల్పోతారు. పడద్రోయబడిన దూతల స్వభావాన్ని వదులుకున్న వారు కనుక అవిధేయులైన దూతలకు క్షమాపణ లేనట్లే వీరికి క్షమాపణ ఉండదు.

ఈ ముద్రను పొందెవారికి కలిగె శిక్ష కఠినంగా ఉంటుంది. కాబట్టి దేవుడు తన కృపతో ఈ ముద్రను పొందితే ఏమి జరుగుతుందో పరిశుద్ధ దూతల చేత మానవులను హెచ్చరింపచేస్తున్నపుడు

ప్రకటన 14:6, 9–11

**6.అప్పుడు మరియొక దూతను చూచితిని. అతడు భూనివాసులకు, అనగా ప్రతి జనమునకు ప్రతి వంశమునకును ఆ యా భాషలు మాటలాడువారికిని ప్రతి ప్రజకును ప్రకటించునట్లు నిత్యసువార్త తీసుకొని ఆకాశమధ్యమున ఎగురుచుండెను.**


**9. మరియు వేరొక దూత, అనగా మూడవ దూత వీరి వెంబడి వచ్చి గొప్ప స్వరముతో ఈలాగు చెప్పెను – ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారము చేసి, తన నొసటి యందేమి చేతి మీదనేమి ఆ ముద్ర వేయించుకొనినయెడల**

**10. ఏమియు కలపబడకుండ దేవుని ఉగ్రత పాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును. పరిశుద్ద దూతల యెదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను అగ్ని గంధకములచేత వాడు బాధింపబడును.**

**11. వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును. ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని నమస్కారము చేయువారును, దాని పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనినయెడల వాడును రాత్రింబగళ్ళు నెమ్మదిలేనివారై యుందురు.**

ఎవరైతె సాతానుని స్వభావాన్ని స్వీకరిస్తారో వారు వాడి శిక్షలో కూడ పాలు పొందుతారు.

# యౌవనకాలం


బ్రదర్ కె. సామ్రాట్

మన క్రైస్తవ కుటుంబాలలోని యౌవనస్థులను మనం గమనించినట్లయితే వారిలో చాలామంది అన్యుల కుటుంబాలలోని యౌవనస్తులవలె చెడు మార్గాలను అవలంబిస్తూ క్రీస్తు నామమునకు అవమానము తీసుకొస్తుండటం మనం గమనిస్తున్నాం. అందుకు కారణం ఆ కుటుంబంలోని వారి తల్లిదండ్రులు వారి బాల్యదినములలో వారిపై తగిన శ్రద్ధ చూపకపోవడ మనేది కారణమని చెప్పవచ్చును. బాలుడు నడువ వలసిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడై నప్పుడు దానినుండి తొలగిపోడు అని బైబిలు చెప్తుంది. కాబట్టి యౌవనస్తుల యొక్క బాల్యము విషయంలో వారి కుటుంబము ఎంతో ప్రాముఖ్యమైన పాత్రను వహిస్తుంది. అయితే యౌవనస్తులు తమ చెడు స్నేహాల వలన అటు కుటుంబానికి ఇటు దేవునికి దూరమై ఎంతో మానసిక వేదన పడుతూ ఉంటారు.

ఒక మంచి కుటుంబం ఉండేది. ఆ తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు ఉండేవాడు. ఆ కుమారుడంటే తల్లికి ఎనలేని ప్రేమ. ఆ కుమారుడిని క్రమశిక్షణలో పెంచుతూ దేవుడంటే ఎవరు? దేవుని ప్రేమ ఎలా ఉంటుంది? అనే విషయాలు ఆ కుమారునికి నేర్పించేది. ఆ కుమారుడు బాల్యము నుండి యౌవనములోనికి అడుగు పెట్టేటప్పుడు అతని స్నేహ దోషము వలన అతని మనసు మెల్లమెల్లగా లోకమువైపు మారుతూ, లోకాశలకు లోనౌతూ, దేవుని విషయాలు విమర్శిస్తూ దేవునికి దూరమౌతుంటాడు. ఇవన్నీ గమనిస్తున్న అతని తల్లి ఎంతో వేదనతో దేవునికి మొరపెడూతూ తన కుమారుని కొరకు కన్నీరు కారుస్తూ ప్రార్థన చేస్తుంటుంది. సమయము దొరికినప్పుడు కుమారునికి దేవుని విషయాలు చెప్తూ ఉండేది. అయితే కుమారుడు దేవుని విషయాలయందు ఆసక్తిలేనట్లు ప్రవర్తిస్తుంటాడు. అది గమనించి తల్లి ఎంతో కుమిలిపోయేది. ఒకరోజు కుమారుడు తల్లితో "అమ్మా! నీవెందుకు నా గురించి బాధపడతావు నాకు దేవుని విషయాలయందు నమ్మకము లేదు. ఈ లోకములో ఉన్న సుఖసంతోషాలలో ఉన్న ఆనందం నాకు దేవుని విషయాలలో కనిపించటం లేదు" అంటూ తల్లితో నిష్ఠూరంగా మాట్లాడతాడు. ఈవిధంగా మారిపోతున్న కుమారుని చూచి తల్లి మరీ ఆవేదన చెందుతుంది. కాని ఏం చెయ్యగలదు, కుమారుని గురించి దేవునికి మొఱ్ఱపెట్టటం తప్ప.

ఈ విధంగా కాలం గడచిపోతూ ఉంటుంది. కానీ కుమారునిలో ఏ మార్పు కనిపించలేదు. ఒకరోజు తల్లి కుమారుని పిలిచి ఈ విధంగా బోధించింది. "నా కుమారుడా నీకు కష్టము కలిగినప్పుడు, శ్రమలో ఉన్నప్పుడు, లేమి నిన్ను ఆవరించినప్పుడు నీవు అన్నిటిని కోల్పోయినప్పుడు ఈ తల్లి చెప్పిన మాటలు ఒక్కసారి జ్ఞాపకము చేసుకో. ఎందుకంటే నీ తల్లి ప్రార్థిస్తున్న దేవుడు జీవము కలిగిన దేవుడు. ఆయనకు అసాధ్య మైనది ఈ సృష్టిలో ఏదీ లేదు. నన్ను మరచిపోయినా పరవాలేదు గాని దేవుని మాత్రం నీ కష్ట సమయాల్లో జ్ఞాపకం చేసుకో. ఆయనను వేడుకున్నావంటే తప్పక నీ ప్రార్థన ఆలకించి

నిన్ను రక్షించగల నమ్మకమైన దేవుడు నీకు సహాయం చేస్తాడు" అంటూ ఆ కుమారునికి చెప్పింది.


కాని, ఆ కుమారుడు ఆ మాటలు విని ఆ యింటిని విడిచి దూరంగా వెళ్ళిపోయాడు. దేవునికి మరీ దూరం అయేయ ఈ లోకాశలకు, క్షణికమైన సంతోషానికి, స్నేహితులతో మితిమీరిన దురలవాట్లకు బానిస అయ్యి తన దగ్గరున్న ధనమంతా ఖర్చు పెట్టేశాడు. ఎప్పుడైతే తన దగ్గరున్న డబ్బు అయిపోయిందో స్నేహితులు కూడా దూరం అయిపోయారు. ఎవ్వరూ చేరదీయలేదు. అన్నిటినీ కోల్పోయి పూట భోజనానికి కూడ లేని స్థితిలో ఎవ్వరిని అడుగలేక ఏమి చెయ్యాలో తెలియని స్థితిలో అవమానాలు, అవహేళనలు భరించలేక ఆత్మహత్య చేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చేశాడు.

అయితే ఆ సమయంలో తన తల్లి కన్నీటితో తనకు చెప్పిన మాటలు జ్ఞాపకం వచ్చాయి. ఏ దేవుని గూర్చి అయితే తన తల్లి చెప్పిందో ఆ మాటలు గుర్తుకొచ్చాయి. అంతే ఆ స్థితిలో ఉన్న ఆ కుమారుడు తానున్న స్థలములోనే మోకాళ్ళని ప్రార్థన చేయటం ప్రారంభిం చాడు. తన పాపములన్నీ ఒప్పుకున్నాడు. తన పాత జీవితం విడిచి పెట్టాడు. దేవుడు అనుగ్రహించిన రక్షణను పొంది మారుమనస్సుతో తన తల్లిన చూడటానికి యింటికి బయలుదేరాడు.

యింటికి వచ్చిన తన కుమారుని చూచిన ఆ తల్లి ఎంతో ఆనందంతో తన కుమారుడిని యింట్లోకి ఆహ్వానించింది. తల్లిని చూడగానే ఆ కుమారుడు ఆమె కాళ్ళ మీద పడి కన్నీటితో అమ్మా నీవు నమ్మిన దేవుడు నన్ను రక్షించాడమ్మా అంటూ తన పాపములు ఒప్పుకొని దేవుని వెంబడించి ఆయన సేవలోనే తన జీవితం గడిపి ఎన్నో ఆత్మలను సంపాదించి, వారిని దేవుని వైపు నడిపించిన గొప్ప దైవభక్తుడయ్యాడు. ఆయనే డి.ఎ. డారి.

తప్పిపోయిన కుమారుని కథను పోలిన జీవితాలు మనకు చాలామంది యౌవనస్తులలో కనిపిస్తుంటాయి. అయితే పశ్చాత్తాపపడి దేవుని దగ్గర పాపములు ఒప్పుకొని దేవుని వెంబడించే వారు రక్షింపబడతారు.

ప్రియ యౌవనులారా! మనం ఏ స్థితిలో ఉన్నామో పరిశీలించుకుందాం. తప్పిపోయిన కుమారుని స్థితిలో మనమున్నట్లయితే యిదే అనుకూల సమయం, నేడే రక్షణ దినం. దినమెల్ల మన కొరకు చేతులు చాచి మన వాకిట నిలవబడియున్న యేసుని చెంత చేరుదాం. దేవుడు మిమ్మును దీవించును గాక! ఆమేన్.



## హృదయపూర్వక ఆహ్వానము

మా తండ్రిగారు, ఐ.ఈ.ఆర్.ఎఫ్ సంస్థ అధ్యక్షుడు అయిన

**రెవ. డా॥ కొడవటికంటి జోసఫ్‌గారు**

తన అమెరికా పర్యటనను దిగ్విజయముగా ముగించుకొని

తిరిగి వచ్చిన సందర్భముగా వారికివే మా

హృదయపూర్వక అభినందనలు

ఇట్లు, **కుటుంబసభ్యులు, ఆఫీసు సిబ్బంది**

# ప్రయోజనకరముగా



శ్రీమతి మాధురి మరియన్

పరిశుద్ధత పాఠకులైన నా ప్రియ సహోదరి సహోదరులకు నా హృదయ పూర్వక వందనములు. బాగున్నారా? మీ కోసం మేము ప్రార్థిస్తున్నాము.

2రాజులు 5వ అధ్యాయములో సిరియా దేశపు సైన్యాధిపతియైన నయమాను గొప్ప కుష్ఠ రోగముతో బాధపడుచుండెను. ఆ దినములలో కుష్ఠ వ్యాధికి మందు లేదు. కుష్ఠ వ్యాధి వున్న వారిని ఊరికి వెలుపల వుంచుతారు. అంటరాని వారుగా భావించేవారు. కాని ఈ నయమాను మహా పరాక్రమశాలియైయుండి యజమానుని దయపొందుతూ సిరియా దేశమునకు జయములు కలుగ జేయుచుండెను. కాని తనలో ఉన్న బాధ ఎవరూ తీర్చలేకపోయారు. ఎంతో డబ్బు ఉన్నప్పటికీ, పలుకుబడి ఉన్నప్పటికీ తన రోగము బాగుచేసే వారు లేకపోయిరి.

నయమాను ఇశ్రాయేలు దేశము నుండి ఒక చిన్నదానిని తన వెంట తీసికొనివచ్చి తన భార్యకు పరిచారము చేయునట్లు ఉంచెను. కాని ఈ చిన్నది ఎంత మంచి కార్యము చేసినదో గమనించండి. చక్కగా తిని త్రాగి ఆడుకోవచ్చు, హాయిగా తన యజమానురాలి ఇంట్లో ఏ బాధలు లేకుండా వుండోచ్చు కాని తను నమ్మిన దేవుని గురించి చెప్పకుండా వుండలేకపోయింది. తన యజమానుడు ప్రవక్త దగ్గరకు వెళ్ళి బాగుపడును అని మంచి సలహా ఇచ్చింది. వారు కుటుంబానికి ప్రయోజనకరముగా మారింది. ఎంత గొప్ప విషయం. ఒక చిన్నది ఆ యింటికి, ఆ దేశానికి ప్రయోజనకరముగా మారింది. మంచికార్యము చేయుటకు సిగ్గుపడకూడదు. సోమరితనంగా ఉండకూడదు. నీవు వాయిదా వేస్తే సోమరితనంగా వుంటే అందవలసిన సమయానికి సహాయం అందకపోతే మనము సహాయం చేసినా వ్యర్థము అవుతుంది. నీవు సరైన సమయంలో సహాయం చేస్తే ప్రయోజనం వుంటుంది.

2 రాజులు 5:13. అయితే అతని దాసులలో ఒకడు వచ్చి నాయనా ఆ ప్రవక్త ఏదైనా ఒక గొప్ప కార్యము చేయమని నియమించిన యెడల నీవు చేయకుందువా? అయితే స్నానము చేసి శుద్ధుడవు కమ్మను మాట దానికంటే మేలు కాదా అని మంచి ప్రయోజనకరమైన మాట చెప్పాడు. ఆ మాట నయమానుకు నచ్చినది. ఆ మాట ప్రకారము పాటించాడు. ఏడుమార్లు యొర్దాను నదిలో మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను. హల్లెలూయా! దేవుని సేవలో ఉంటున్నాము. ప్రతిదినం ఆయా కార్యాలు వింటున్నాము. మనం ఆ వరకు ప్రయోజనకరముగా ఉంటున్నాము.

పౌలు దేవుని సేవా కార్యక్రమములో సాగిపోతూ వున్న సమయంలో ఆయనకు సహాయం చేసిన వారిలో లూకా వున్నారు. 2తిమోతి 4:9,10. నా యొద్దకు త్వరగా వచ్చుటకు ప్రయత్నము చేయుము. దేమా యిహలోకమును స్నేహించి నన్ను విడచి వెళ్ళెను. లూకా మాత్రమే నా యొద్ద వున్నాడు. అతడు పరిచారము నిమిత్తమై నాకు ప్రయోజనకరమైన వాడు. ప్రతిసారి

పౌలు గాయములతో వున్నప్పుడు కొన ఊపిరితో ఉన్నప్పుడు ఆయన గాయములు కట్టి ఔషదములో రాసి ఆయన బాగుపడు వరకు పౌలు దగ్గర వుండి పరిచర్య చేసి పౌలుకు దేవుని సేవలో ప్రయోజనకరముగా వున్నాడు. అందుకే పౌలు అంటాడు "దేమా, క్రేస్కే, తీతు నన్ను విడచి వెళ్ళిరి కాని లూకా నాకు పరిచర్య చేసేవాడును ప్రయోజనకరమైన వాడని మంచి సాక్ష్యము పొందెను. మనకు దేవుడు అనుగ్రహించిన ప్రతి పని చిన్నదే కావచ్చు పెద్దదే కావచ్చు మరి మనం ప్రయోజనకరముగా ఉంటున్నామా? లూకా ఒక వైద్యుడు అయినప్పటికీ తన్ను తాను తగ్గించుకొని దేవుని సేవకునికి తన పరిచర్యతో వైద్యంలో సహకారిగా ప్రయోజనకరముగా ఉన్నాడు.

లూకా 10:23. అయితే ఒక సమరయుడు ప్రయాణమై పోవుచు అతడు పడియున్న చోటికి వచ్చి అతనిని చూచి అతని మీద జాలిపడి దగ్గరకు పోయి నూనెయు, ద్రాక్షారసమును పోసి అతని గాయములను కట్టి తన వాహనము మీద ఎక్కించి యొక పూటకూళ్ళ వాని ఇంటికి తీసికొని పోయి అతని పరామర్శించెను. అందుక యేసు నీవును వెళ్ళి ఆలాగున చేయుమని అతనితో చెప్పెను.

ఆ రోజు ఓ మనుష్యుడు కొన ఊపిరితో వుండి అలాగే అక్కడే చనిపోయవాడు. కాని సమరయుడు శ్రమ తీసికొని అతనికి ప్రాణం పోసినవాడుగా, ఈ రోజు చరిత్రలో ఒక గొప్ప పేదల సహాయనిధి ఏదైనా వుంది అంటే అది మంచి సమరయుని సంస్థ. ఈ పేరుతో ఎంతో మంది పేదపిల్లలు సహాయం అందిస్తూ వారికి మంచి భవిష్యత్తును కలిగిస్తూ అనేకులకు ప్రయోజనకరముగా వుంటున్నారు. దేవునికి స్తోత్రము.

ఎంతోమంది ఆ మనుష్యుని చూస్తూ దాటి వెళ్ళారు కాని సహాయం చేసిన వారు లేరు. అందరికి పనులు వుంటాయి. ఉద్యోగాలు ఉంటాయి. పని వత్తిడి వుంటుంది. అయినప్పటికీ నీ చేతికి ఏదైనా సహాయము చేయవలసి వస్తే తప్పక చెయ్యి. అది ఈలానే వారి జీవితంలో గుర్తు వుండిపోయేలా అవుతుంది. దేవుడు ఆ విధంగా మన అందరిని ప్రయోజనకరమైన వారినిగా చేయును గాక! యేసుప్రభువు పరిచర్య చేయించు కొనుటకు రాలేదు పరిచర్య చేయడానికి మనకందరికి ప్రయోజనకరమైన గొప్ప కార్యమును చేసి మనలను మరణము నుండి జీవానికి నడిపించిన ఈ లోకానికి రక్షణ అనుగ్రహించాడు. ఆమేన్. దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక!


## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరదమైనది. ఆసక్తిగలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు ప్రతినెల రూ. 58/- ల నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**

# యేసు - నిత్యజీవానికి ఏకైక ద్వారం



డా. విక్రాంత్ కొడవటికంటి

రక్షకుడైన యేసుప్రభువు ఇశ్రాయేలు దేశంలో బోధలు చేసినప్పుడు మనం జీవించియున్నట్లయితే తప్పిపోయిన గొఱ్ఱెల గురించి మనకు తెలిసివుండేది. ఇశ్రాయేలులో గొఱ్ఱెల గురించి అందరికీ తెలుసు. గొఱ్ఱెలను బలులకు వాడేవారు. కాబట్టి పట్టణాలలో ఉండేవారికి సైతం గొఱ్ఱెలు తెలుసు గొఱ్ఱెల కాపరుల గురించి కూడ కొంత తెలుసు. తాను మాట్లడుచున్నది. ప్రజలకు అర్ధమవుతుంది గనుక యేసు గొఱ్ఱెల గురించి, గొఱ్ఱెల కాపరుల గురించి మాట్లాడాడు.

ఇశ్రాయేలు దేశం చాలాభాగం నీటి వసతి లేని ప్రాంతం. గొఱ్ఱెలకు పచ్చగడ్డి దొరకదు. కొన్నిసార్లు కాపరులు తన ఇల్లూవాకిలీ వదలిపెట్టి గొఱ్ఱెల మేత కోసం చాలాదూరం వెళ్ళవలసి వచ్చేది. కొన్నిసార్లు కాపరులు సాయంత్రమయ్యేసరికి ఇల్లు చాలాదూరంలో ఉండడం వల్ల మైదానాలలో కొండలలో తమ గొఱ్ఱెలతో నిద్రపోవలసి వచ్చేది. గొఱ్ఱెలను దొంగిలించుకుపోయే దోపిడి దొంగలు గొఱ్ఱెలను వేటాడే క్రూరమృగాలు అక్కడ ఉంటాయి. కాబట్టి అలా ఆరుబయట నిద్రపోవడం ప్రమాదకరం. అందుకని రాత్రికాకముందే గొఱ్ఱెలు క్షేమంగా ఉండేలా ఏదైనా ఒక గుహ చూచుకుంటారు. లేక రాత్రివేళ గొఱ్ఱెలను చూసుకొనే ముందు మంచి స్థలం ఎన్నుకుంటారు. ఇలాంటి కాపరులు తయారు చేసుకొనే గొఱ్ఱెల దొడ్ల చుట్టూ ముళ్ళకంచెగాని, రాళ్ళతో పేర్చిన గోడగాని ఏర్పరచుకుంటారు.

రాత్రి అయినప్పుడు కాపరి తన గొఱ్ఱెలను ఆ రక్షిత స్థలంలో ఉంచుతారు. ఆ స్థలం ద్వారం దగ్గర అతడు పండుకుంటాడు. ఆ దొడ్డిలోకి ఎవరన్నా వెళ్ళాలంటే ఆ కాపరిని దాటుకుని వెళ్ళాలి. గొఱ్ఱెల దొడ్డికి కాపరి ద్వారంలో ఉంటాడన్న మాట. దొడ్డిలో ఒకే ఒక ద్వారం ఉంటుంది. కాపరి ద్వారం దగ్గరే పడుకుంటాడు.

కాబట్టి యేసు మరల వారితో ఇట్లనెను. గొఱ్ఱెలు పోవు ద్వారమును "నేనే" యోహాను 10:7.

సురక్షితమైన స్థలంలోకి వెళ్ళడానికి ద్వారం తానే అని యేసుప్రభువు ఉద్దేశం. బయటి ప్రపంచంలో సాతాను అతడి దురాత్మలు, పాపం, మరణం ఉన్నాయి. ఒకవిధంగా చూస్తే ఇవన్నీ గొఱ్ఱెలను చంపి తినే దొంగలు క్రూరమృగాల వంటివి.

యోహాను 8:44లో సాతానును అబద్ధికుడు, హంతకుడు అని యేసుప్రభువు అన్నాడు. తనతో ఉంటే భద్రంగా ఉన్నామని మనుషులు అనుకొనేలా వాడు చేస్తాడు. వేల సంవత్సరాల నుండి సాతాను మనుషులను మోసపుచ్చుతూ నాశనం చేస్తూ ఉన్నాడు. భద్రత, రక్షణ, జీవం ఉన్న గొఱ్ఱెల దొడ్డిలోకి ప్రవేశ ద్వారం ఒక్కటే. యేసు దేవుడు ఆయనే రక్షకుడు, నిత్యజీవానికి ఆయనే మార్గం. వేరే దారిలేదు. కాపరి గొఱ్ఱెలను ప్రేమించి ఎలా చూచుకుంటాడో యేసుప్రభువు కూడా తన ప్రజలందరినీ అలాగే ప్రేమించి సంరక్షిస్తాడు. సాతాను, పాపం, మరణం నుండి మనలను రక్షించేవాడుగా తాను ఉండాలని కోరుకుంటున్నాడు.

గొఱ్ఱెలు పోవు ద్వారమును నేనే; నాకు ముందు వచ్చిన వారందరు దొంగలను దోచుకొనువారునై

యున్నారు. గొఱ్ఱెలు వారి స్వరము వినలేదు. యోహాను 10:8.

యేసుప్రభువుకు ముందు యూదుల వద్దకు కొందరు వ్యక్తులు వచ్చారు. అయితే వీరు రాత్రివేళ గొఱ్ఱెలను దొంగిలించి చంపడానికి వచ్చిన దోపిడి దొంగలు అని యేసుప్రభువు చెప్పాడు. సైతాను తాను నేర్పించేది మంచిదారి అని మనకు అనిపించేలా చేయడానికి చాలా కుతంత్రాలు పన్నుతూ ఉంటాడు. సాతాను మార్గాలు మంచిగా ఉన్నట్టు అనిపిస్తాయి. కాని చివర్లో వాడి దారులన్నీ దేవుని నుండి మనలను శాశ్వతంగా దూరం చేస్తాయి. ఏది నిజమో మనకెలా తెలుస్తుంది. నిజమేమిటో మనం తెలుసుకోగలిగే ఏకైక మార్గము బైబిలేమి చెప్తుందో తెలుసుకోవడమే.

నేనే ద్వారమును. నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై లోపలికి పోవుచు బయటికి వచ్చుచు మేత మేయుచుండును. యోహాను 10:9.

గొఱ్ఱెల దొడ్డిలోకి మార్గమొక్కటే. అలానే నిత్యజీవానికి మార్గం యేసుప్రభువే.

బైబిలు చెప్పే విషయాలు కొందరికి సరిపోతాయని, అయితే దేవునిచెంతకు నడిపించే బోధలు ఇంకా ఎన్నో ఉన్నాయనీ కొందరు నీతో చెప్పవచ్చు. ఇది సాతాను చెప్పే అబద్ధం. దేవునికి శాశ్వత జీవానికి తీసుకుపోయే తలుపు ఒక్కటే. ఆ తలుపు యేసుప్రభువే. అంతటా ఏ భాష మాట్లాడేవారైనా, ఎలాంటి జీవితం గడిపేవారైనా అందరికి రక్షకుడుగా ఉండడానికి ఆయన వచ్చాడు.

లోకమంతటినీ శిక్షించగోరి దేవుడు నోవహును ఒక ఓడ తయారుచేసుకోమన్నాడు. ఒకే ఓడ తయారుచేసి దానికి ఒకే తలుపు పెట్టమన్నాడు. నోవహు కట్టిన ఆ ఓడలోకి ఆ ఒకే తలుపు గుండా వచ్చినవారు మాత్రమే దేవుని తీర్పు నుండి తప్పించుకున్నారు.

నోవహు అతని కుటుంబం దేవున్ని నమ్మారు. ఆ తలుపుగుండా ఓడలోకి వచ్చారు. దేవునిపై ఆయన మాటలపై నోవహు, అతని కుటుంబం నమ్మకముంచారు. గనుక ఆ తలుపు ప్రవేశించటమంటే దేవునిపై ఆయన మాటలపై విశ్వాసముంచి రక్షకుడైన యేసుపై మాత్రమే నమ్మకం పెట్టుకోవడమన్నమాట. దేవుని యొద్దకు చేర్చే గుమ్మం యేసే. దేవుని వద్దకు వేరే దారి లేదు.

దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చునుగాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను 10:10.

మనుష్యులను నాశనం చేయడానికి మాత్రమే చూస్తూ ఉండే సైతానువంటివాడు తాను కాదని యేసుప్రభువు అన్నాడు. తనపై విశ్వాసముంచిన వారికి దేవునితో ఉండే జీవం శాశ్వతంగా ఇవ్వడానికి యేసుప్రభువు ఈ లోకానికి వచ్చాడు. సాతాను అబద్ధాలలో ఒకటేమిటంటే తన మార్గం మంచిదనీ, సుఖమయమైన సంతోషకరమైన జీవితానికి మూలమని వాడు చెబుతాడు. యేసుక్రీస్తు చూపిన మార్గంకన్నా తన మార్గం మంచిదని మనుషులు అనుకొనేలా చేసేందుకు కొద్దిపాటి సంతోషాన్ని ఇస్తాడు.

ఎంత భయంకరమైన అబద్ధం! యేసుప్రభువులో నమ్మకం ఉంచడానికి నిరాకరించిన వారంతా దేవునికి దూరమై శాశ్వతంగా మండే అగ్నిగుండంలో పడతారని బైబిలు స్పష్టంగా చెబుతున్నది.

తాను జీవమిస్తాననీ సంపూర్ణంగా ఇస్తాననీ యేసు ప్రభువు స్పష్టంగా చెబుతున్నాడు. ఆయన వాగ్దానాలు సత్యం. యేసు ఇచ్చే జీవం ఉత్తమమైన మార్గం. చివర్లో

అదెన్నటికి నిరాశపరచదు. తనను నమ్మిన వారికి ఆయన నూతన జన్మ ఇవ్వడానికి వచ్చాడు.

నేను గొఱ్ఱెలకు మంచికాపరిని; మంచికాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును. యోహాను 10:11. తాను దేవుడు పంపిన రక్షకుడినని ఆనాటి యూదుల నాయకులు నమ్మరని యేసు ముందుగానే తన శిష్యులకు చెప్పాడు. యూదా నాయకులు ఆయనను మట్టుపెట్టాలని చూచారు. గొఱ్ఱెలను ఎంతగానో ప్రేమించి వాటికోసం ప్రాణం ఫణంగా పెట్టే కాపరివంటి వాడినని యేసు చెప్పాడు.

యేసు ఇతరులకోసం హింసలు పడి చనిపోతాడని యెషయా ప్రవక్త చెప్పాడు. ఈ భూమిపై యేసుప్రభువు జీవితం గురించి ఇచ్చిన వివరాలన్నీ నెరవేరాయి.

నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడిన వానిగాను దేవుని వలన బాధింపబడిన వాడిగాను, శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను. మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాధానా ర్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. యెషయా 53:4,5

యేసు – నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు. యోహాను 14:6.

దేవుని చెంతకు నిత్యజీవానికి నడిపించే ఒకటే మార్గం యేసే దేవుడు మనతో చెప్పదలచుకున్నదంతా మనకు చెప్పడానికి వచ్చినవాడు యేసు. ఆయన అబద్ధం చెప్పలేదు. శాశ్విత మరణం నుండి, దేవుని నుండి, వియోగం నుండి మనలను విడిపించి మనకు నిత్యజీవ మియ్యగలవాడు ఆయనొక్కడే.

ఒకే దేవుడు, ఒకే రక్షకుడు ఉన్నాడు. రక్షణ పొందడానికి వేరే మార్గము లేదు.

దేవుడు మిమ్మును దీవించును గాక!

## పాఠకులకు శుభవార్త

**'పరిశుద్ధత'** మాసపత్రిక ఇంటర్నెట్‌లో చదువుకొనే సౌకర్యము కల్పించామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. వెబ్‌సైట్ పేరు **www.holinessmagazine.com.** ప్రస్తుతము మీరు 2014 సంచికలన్నీ డౌన్‌లోడ్ చేసు కొనవచ్చును. త్వరలో పాత సంచికలన్నీ ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనే సౌకర్యం కల్పించటానికి ప్రయత్నిస్తాము. అంతేకాక శ్రీమతి మాధురి మరియన్‌గారు పాడిన **'పరిశుద్ధ గీతములు' (Holi Melodies)** ఎనిమిది సి.డి.ల పాటలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. మీరు ఈ పాటలను వినవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. త్వరలో **'పరిశుద్ధ ప్రవాహిని'** టి.వి. కార్యక్రమములో ప్రసారమయ్యే ప్రసంగాల వీడియోలను కూడా ఈ వెబ్‌సైట్ ద్వారా అందుబాటులోకి తేవాలన్న ఆలోచన ఉంది. ప్రార్థించండి. విదేశాలలో ఉన్న మీ బంధువులకు, స్నేహితులకు తెలియజేయండి. దేవుడు మిమ్ములను దీవించును గాక!

**– ఎడిటర్**

# విలియం కేరీ


**(1760-1834)**



శ్రీమతి రిబ్కా విక్రాంత్

**బాల్యము :**

విలియంకేరి 1760లో ఇంగ్లాండులో జన్మించాడు. వృత్తిరీత్యా ఆయన తల్లిదండ్రులు సాలె పనివారు, బాల్యములో ఇతనికి పఠనాసక్తి అధికముగా ఉండేది. బైబిలును మరి ఇతర పుస్తకాలను చదివాడు. క్రొత్త భాషలు నేర్చుకోవాలన్న ఆసక్తి కూడా మిక్కుటముగా ఉండేది. 12 ఏండ్ల ప్రాయములోనే లాటిన్ భాషనభ్యసించి 70 పేజీలుగల ఒక లాటిన్ గ్రంథమును కంఠస్థం చేశాడు అకుంఠిత దీక్షాపరుడు. కార్యసాధకుడు. దైవాసక్తి గలవాడు. తన 14వ ఏట ఒక పాదరక్షల కర్మాగారములో చేరాడు. అక్కడ పనిచేయుచున్న ఒక క్రైస్తవ విశ్వాసిచేత ప్రభావితుడై రక్షింపబడి, ఆత్మీయ జీవితములో ఎదుగుచూ, బైబిలును పట్టుదలగా చదువుచు, అక్కడక్కడ ప్రసంగాలు చేసేవాడు. పసిఫిక్ దీవుల్లో అడవి జాతుల వారిచేత దైవజనుడైన కెప్టెన్ కుక్ హత్య చేయ బడెనన్న వార్త ఇంగ్లాండు వారిని మరి ముఖ్యంగా విలియంకేరీని కలవరపరచింది. అటువంటి క్రూరుల మధ్య తాను సువార్తసేవ చేయాలని నిర్ణయించు కున్నాడు.



**సేవకు పిలుపు :**

విలియంకేరి ప్రపంచంలో రక్షణలేని వారందరి కొరకు ప్రార్థించెడి వారు. ఆయా దేశాల్లో ఉన్న మత సాంప్రదాయాలు, భాషలను గురించిన వివరాలు సేకరించసాగాడు. రక్షణలేని ప్రజల యెడల ఆసక్తి చూపాడు. సేవ కొరకైన దైవ పిలుపును విని విదేశములలో సేవ చెయ్యాలని తీర్మానించుకున్నాడు. ఆ రోజుల్లో విదేశాలకు మిషనెరీలను పంపే సాంప్రదాయం ఇంగ్లండులో లేదు. ఈయనకు సహాయము చెయ్యడానికి ఏ క్రైస్తవ సంస్థ కూడా ముందుకు రాలేదు. అంతమాత్రమే గాక కేరి సువార్త సేవకు బయటకు వెళ్ళుచున్నాడని స్వదేశీయులలో విమర్శలు వచ్చినవి.

ఈ తరుణములో కేరి స్నేహితుడైన ఆంద్రుపుల్లర్ విదేశాలలో సువార్త ప్రకటనకు ఇదే మంచి సమయమని సలహా ఇచ్చాడు. కొన్ని నెలల తదుపరి బాప్టిస్టు కన్వెన్షన్ వారిచేత పిలువబడ్డాడు. కేరి పట్టుదల ఫలితంగా బ్రిటీష్ మిష నెరీ సొసైటీ నెలకొల్పబడెను. ఈ సొసైటీ వారు విలియంకేరీ, జాన్ థామస్ అను వారిని భారతదేశానికి మొట్ట మొదటి మిషనెరీలుగా పంపడానికి అంగీకరించిరి.

గర్భవతిగా, చిన్నపిల్లలతో ఉన్న భార్య, భాష తెలియని భారతదేశానికి వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఈ పరిస్థితుల్లో కేరీ అవివాహితగా ఉన్న తన మరదలు వద్ద భార్య పిల్లలను అప్పగించి ఇండియాకు రావలెనని తలంచాడు. తండ్రికి కూడా ఈ నిర్ణయం నచ్చలేదు. తన సంఘస్తులు కూడ తనకిష్టమైన పాస్టరు కేరీని దూరదేశము పంపించడానికి ఇష్టపడలేదు. ఎలాగైనా (1793లో) కేరి భారతదేశానికి రావలెనని

నిశ్చయించుకొనెను. ఆ దినములలో భారత దేశానికి మిషనరీలు రావాలంటే ఈస్టిండియా కంపెనీ వారి నుండి లైసెన్స్ పొందాలి. తూర్పు ఇండియా కంపెనీ వారు ఒక వ్యాపారసంస్థకు చెందిన వారు. కాబట్టి భారతదేశానికి మిషనరీలుగా వచ్చే వారికి అంతగా ప్రోత్సాహమిచ్చెడి వారు కాదు. అయితే ఒక ఓడ నావికుడు లైసెన్సు లేకుండా భారతదేశానికి తీసుకెళ్ళెదనని కేరీని ఓడ ఎక్కించుకొనెను గాని పరిస్థితుల ప్రభావంవల్ల కొంతదూరము తీసుకెళ్ళి నిబంధనలు అంగీకరించనందు వలన తిరిగి ఇంగ్లాండుకే తీసుకొని వచ్చాడు.

కేరీ భారతదేశపు మిషనరీ సేవ కలగా మిగిలిపోయింది. ఈ సంఘటన నిరాశను కలిగించగా కన్నీళ్ళతో ఇట్లనెను "ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయో నాకర్థం కావటంలేదు. సర్వజ్ఞానియైన దేవుడు వీటన్నిటిని పరికించుచున్నాడని నాకు తెలుసు. నాకు తప్పక సహాయ పడతాడు. ప్రభువు కేరీ జీవితంలో ఒక అద్భుత కార్యాన్ని జరిగించెను. ఇంతకు ముందు అయిష్టత కనుపరచిన భార్య ఇప్పుడు కేరీతో ఇండియా వెళ్ళుటకు అంగీకరించింది. ఈస్టిండియా కంపెనీ వారినుండి లైసెన్సు కూడా దొరికింది. కొంత నిధులు సమకూడిన తరువాత ఒక డచ్ ఓడలో జూన్ 13, 1793వ సంవత్సరములో కేరీ భారతదేశానికి బయలుదేరాడు.

1793 నవంబరు 11వ తేదీన విలియంకేరీ కలకత్తాకు సమీపమునున్న శ్రీరామపురము (సిరంపూరు) అను డచ్చి స్థావరమునకు చేరాడు. అక్కడనున్న కొందరు బ్రాహ్మణుల సహాయంతో బైబిలును వివిధ భాషలలోనికి తర్జుమా చేయనారంభించారు. దాదాపు ఈ కాలమందే కలకత్తాలో పోర్టు విలియం కళాశాలను వెలస్లీ ప్రభువు స్థాపించెను (1800). ఈ కళాశాలలో కేరీ బెంగాలీ, సంస్కృతం, మరాఠి భాషల అధ్యాపకుడుగా నియమింపబడెను.

1801లో సిరంపూరు త్రయము అని పిలువబడు కేరీ, మార్షిమన్, వార్డు అను ముగ్గురు ప్రథమమున తలపెట్టిన కార్యము చివరి వరకు కొనసాగించుచునే యుండిరి. బెంగాలి భాషలోనికి క్రొత్త నిబంధనను పూర్తిగా తర్జుమా చేసిరి. 1805లో విలియంకేరీ బైబిలును తెలుగు భాషలోనికి తర్జుమా చేయనుపక్రమించి క్రొత్త నిబంధనను, పాతనిబంధనలోని కొన్ని భాగాలను 1809లో ముగించెను. ఈ సంవత్సరము లోనే బైబిలు గ్రంథమును ఆయన ఏడు భాషలలోనికి తర్జుమా చేసెను. అవేవనగా బెంగాలీ, హిందుస్థానీ, ఒరియా, మరాఠి, తెలుగు, కన్నడము, తమిళము.

1812లో క్రొత్తనిబంధన తర్జుమాను అచ్చువేయు చుండగా గొప్ప అగ్నిప్రమాదము సంభవించి ప్రింటింగ్ ప్రెస్, బైబిలు తర్జుమా కాగితములు అచ్చువేయబడిన ప్రతులన్నీ అగ్నిపాలయ్యెను. మూడు రోజులపాటు సంభవించిన ఈ అగ్ని ప్రమాదము వలన ఒక లక్ష ఏబది పౌండ్లు (అనగా ఈ రోజుల్లో సుమారు ఒక కోటి రూపాయలకు సమానమని చెప్పవచ్చును) నష్టము కలిగెను. ఇంతటి విపరీత పరిస్థితులలో చిక్కుకున్నను, పట్టు విడువక ఆశ వదులుకోక, మరి ఎట్టి ఆలస్యము చేయక బైబిలు తర్జుమా పనిని పునః ప్రారంభించి, 1818లో మొట్టమొదటిగా క్రొత్త నిబంధనను తెలుగుభాషలో మద్రాసునందు ప్రచురించినాడు. మూడు సంవత్సరముల తరువాత అనగా 1821లో పాత నిబంధనలోని మొదటి అయిదు పుస్తకాలు (మోషే పంచగ్రంథములు) తెలుగులో ప్రచురింపబడినవి. సిరంపూరు త్రయము బైబిలును 40 భాషలలోనికి తర్జుమా చేసినారు. అనేక శ్రమలను ఎదుర్కొని భారతీయులకు తమ తమ భాషలలో బైబిలును అందించాడు కేరీ.

ఇటువంటి దైవజనుడు భారత క్రైస్తవులకు చిరస్మరణీయుడు. ఆయన భారతదేశములో సేవ ప్రారంభించి 200 సంవత్సరములు పూర్తి అయిన సందర్భమున 1993లో కలకత్తాలో గొప్ప అంతర్జాతీయ సదస్సు జరిగింది. ప్రపంచములోని అన్ని దేశముల వారు ఈ సదస్సులో పాల్గొనిరి.

దేవుడు అటువంటి సమర్పణ కలిగిన మిషనరీలను మన దేశంలో కూడా తన సేవ కొరకు పిలుచులాగున ప్రార్థించుదాము. ఆమెన్!

# సాక్ష్యము

నా పేరు ఈదర యేసుదాసు. మాది ప్రకాశంజిల్లా కుంకలమర్రు గ్రామము. నేనొక నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. "నేను పాపములో పుట్టిన వాడను, పాపములో నా తల్లి గర్భము ధరించెను" అని భక్తుడైన దావీదు ద్వారా పలుకబడినట్లు నేను చిన్నతనం నుండి తలంపులలోను, చూపులలోను, క్రియలలోను పాప స్వభావముతోనే జీవించాను.

నేను హైస్కూల్ విద్య కొరకు బాపట్లలో చదువుతూ సినిమాలు విరివిగా చూస్తూ తల్లిదండ్రులను, వార్డెన్ గారిని చాలా మోసం చేసేవాడను. పైకి మాత్రం మంచివాడుగా కనిపించే వాడను. కాలేజీలో చేరిన తరువాత బి.ఎ. రెండవ సంవత్సరం చదువుతుండగా విప్లవ కమ్యూనిస్టు పార్టీ భావాలవల్ల ఆకర్షితుడనై, కాలేజీలోని రాడికల్స్‌తో సంబంధం పెంచుకున్నాను. అప్పటి నుండి నేను కమ్యూనిస్టు సాహిత్యం కారల్‌మార్క్స్ ఏంజిల్స్, లెనిన్, మావో మరియు విప్లవ రచయితల పుస్తకాలను వాటితో హేతువాద సాహిత్యం మొదలగు పుస్తకాలను క్లాసు పుస్తకాల కంటే ఎక్కువ ఆసక్తితో చదివేవాడను. ఆ కారణంగా కమ్యూనిస్టు భావాలతో పాటు దేవుడు లేడనే భావనలు కూడా నాలో బలంగా చోటు చేసుకున్నాయి. మా అన్నయ్య దేవుని సేవలో నమ్మకంగా ఉంటూ స్థానికంగా సంఘకాపరిగా ఉన్నందువల్ల అనేకమంది దైవజనులు మా యింటికి వస్తూ ఉండేవారు. వారు ఎవరైనా నాకు దేవుని గూర్చి చెపితే హేతువాద ప్రశ్నలతో వారిని ఎదిరించేవాడను. అలాగే కాలేజి హాస్టల్లో కూడా ఎవరైనా భక్తి కలిగిన సహోదరులు దేవుని మాటలు చెబితే వారిని ఎదిరించే నాస్తికులకు నాయకుడిగా ఉండేవాడను.

**"మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగి ఉండవచ్చు. మీ సాక్ష్యము ద్వారా కొంత మంది మారవచ్చును లేదా కొంతమంది విశ్వాసములో బలపడవచ్చు. అటువంటి గొప్ప సాక్ష్యములను మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము."**

ఈ విధంగా దేవునికి వ్యతిరేకముగా జీవిస్తూ రాడికల్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ విప్లవ రచయిత, గాయకుడు గద్దర్ పాటలు పాడుతూ, వాటికి తగినట్లుగా నాట్యాలు చేస్తూ అనేక ప్రాంతాల్లో తిరిగాను. చివరకు ఎమర్జెన్సీ కాలంలో అండర్ గ్రౌండ్‌కి వెళ్ళాలని ప్రయత్నించాను. నా ప్రవర్తన గమనించిన మా అన్నయ్య బి.ఎ. పూర్తి కాగానే దేవునియందు భయభక్తులు కలిగిన అమ్మాయితో నాకు వివాహం చేశాడు నా భార్య, అన్నయల బలవం తమ మీద ప్రార్థన కూడికలకు వెళ్ళే వాడను. కాని నాకు దేవుని మీద నమ్మకం ఉండేది కాదు. వీరికి తెలియకుండా విప్లవ కార్యకలాపాల్లో పాల్గొనే వాడను. నా భార్య, అన్నయ్య అనుదినం నా కొరకు కన్నీటితో ప్రార్థించే వారు.

ఒకసారి నాకు ఆకస్మికముగా వెన్నెముకలో తీవ్రమైన భరించలేని నొప్పి వచ్చింది. అప్పుడు నెల రోజుల దాకా కదలనీయకుండా, నడవనీయకుండా, కనీస అవసరాలకు చాలా కష్టంగా మెల్లగా నడిచేవాడను. అప్పుడు నేను ఎముకల వైద్యుని వద్దకు వెళ్ళాను. ఆయన నాకు ఎక్స్‌రే పరీక్షలు చేసి వెన్నెముకలో రంధ్రాలు ఏర్పడి, వాటిలో నీరు చేరిందని ఇంకా ఆలస్యం చేస్తే అది చీముగా మారుతుందని, కనీసం నెలరోజులు హాస్పిటల్లో చేరి ఎటూ కదలకుండా మందులు వాడితే నయం అవుతుందని చెప్పాడు. తాత్కాలికంగా నొప్పి తీవ్రత తగ్గడానికి మందులు వ్రాశాడు.

అవి వాడినా కూడా నొప్పి కొంచెం కూడా తగ్గలేదు.

ఆ సమయంలో చీరాల, మిషన్ కాంపౌండ్‌లో విదేశీ మిషనరీలు స్వస్థత సభలు నిర్వహించారు. నా భార్య వెళ్ళుటకు బలవంతము చేయగా నా బాధనుబట్టి వెళ్ళాను. సందేశం ముగిసిన వెంటనే స్వస్థత ప్రార్థనలు చేసే సహోదరితో నా సమస్య చెప్పగా ఆమె నా తల నుండి పాదముల వరకు స్పర్శిస్తూ కన్నీటితో ప్రార్థన చేసింది. వెంటనే నా బాధ నివారణ అయినదని గ్రహించాను. వెంటనే నా జేబులో ఉన్న డాక్టరు వ్రాసిన మందులు విసరి పారేశాను. నడచుటకు, పరుగెత్తుటకు నాకు నొప్పి ప్రభావం కనిపించలేదు. అప్పుడు నాకు దేవుని మీద నమ్మకం కలిగినది. అయితే నేను బలమైన పనులు చేయబోతే ఆ నొప్పి ప్రభావం కనిపిస్తుంది. ఈ విషయమై మా అన్నయ్యతో చెప్పగా ఆయన సామెతలు 3:7 చదవమనగా "యెహోవాయందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించుము. అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యము, నీ ఎముకలకు సత్తువ కలుగును" అని చదివినప్పుడు దేవుడు పరిపూర్ణ ఆరోగ్యం కొరకు నాకు టానిక్ ఇచ్చినట్లుగా అనిపించింది. వెంటనే నా పాపముల కొరకు పశ్చాత్తాపపడి దేవుని యొద్ద క్షమాపణ కొరకు వేడుకున్నాను. దేవునికి విరోధమైన ప్రతి పాపమును ఒప్పుకొని, ఇతరులతో సరిచేసుకొని 1యోహాను 1:9 ప్రకారం ప్రేమగల దేవుడు నా పాపములు పరిహరించాడని నమ్మాను.

ప్రియుడా నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలో వర్ధిల్లుదువని వాక్యము చెప్పబడిన రీతిగా నాకు దేవుడు పరిపూర్ణ ఆరోగ్యం యిచ్చాడు. ఇప్పుడు నేను అన్ని రకముల పనులు చేయగలుగుతున్నాను. నేను, నా కుటుంబం నిజమైన శాంతి సమాధానం అనుభవించుచున్నాము. మా కొరకు ప్రార్థించండి.

## బైబిల్ క్విజ్ - 2 జవాబులు

1. షేతు
2. 130 సంవత్సరాలు
3. 930 సంవత్సరాలు
4. లెమెకు
5. షేము, హాము, యాపెతు
6. చితిసారకపు మ్రాను
7. 300 మూరల పొడవు, 50 మూరల వెడల్పు, 30 మూరల ఎత్తు
8. మూడు అంతస్తులు
9. నోవహు, అతని భార్య, కుమారులు, కోడళ్ళు
10. 600 సంవత్సరము 2వ నెల, 17వ దినము
11. 40 పగళ్ళు 40 రాత్రులు
12. 50 మూరల ఎత్తుగా
13. 150 దినములు
14. జంతువులు, పక్షులు, ప్రాకుపురుగులు
15. 150 దినముల వరకు
16. అరారాతు
17. కాకిని

18 నల్లపావురము

19. ఒలీవచెట్టు ఆకు
20. 601 సంవత్సరము, 2వ నెల, 27వ దినము
21. 1 సంవత్సరము 10 దినములు
22. దేవుని ధనస్సు
23. తారుమారు
24. షీనారు దేశములో
25. 950 సంవత్సరములు



# అక్షరయజ్ఞం



**బైబిల్ క్విజ్ - 3**

శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. అబ్రాము తండ్రి పేరేమి?

2. అబ్రాము సోదరుల పేర్లేమి?

3. అబ్రాము సోదరుని కుమారుని పేరేమి?

4. అబ్రాము భార్య పేరేమి?

5. అబ్రాము ఊరు ఏది?

6. దేవుడు అబ్రాముతో మాట్లాడినప్పుడు అబ్రాము వయస్సు ఎంత?

7. అబ్రాము హారాను నుండి బయలుదేరి ఏ దేశమునకు వెళ్ళెను?

8. అబ్రాము, లోతు ఎందుకు విడిపోయెను?

9. లోతు ఏ పట్టణమునకు వెళ్ళెను?

10. శారయి దాసి పేరేమి?

11. శారయి దాసి ఏ దేశస్తురాలు?

12. శారయి దాసికి పుట్టిన కుమారుని పేరేమి?

13. ఇష్మాయేలు పుట్టినప్పుడు అబ్రాము వయస్సెంత?

14. దేవుడు అబ్రామునకు మార్చిన పేరేమి?

15. దేవుడు శారయికి మార్చిన పేరేమి?

16. సొదొమ, గొమొఱ్ఱా పట్టణాలను నాశనము చేయుటకు ఎంతమంది దేవదూతలు వెళ్ళిరి?

17. లోతు, అతని కుమార్తెలు తప్పించుకుని ఏ ఊరు వెళ్ళారు?

18. లోతు భార్యకు ఏమి జరిగినది?

19. ఇస్సాకు పుట్టినప్పుడు అబ్రాహాము వయస్సెంత?

20. ఇస్సాకు పుట్టినప్పుడు శారా వయస్సెంత?

21. ఇస్సాకును బలి అర్పించుటకు ఏ దేశమునకు వెళ్ళమని దేవుడు చెప్పెను?

22. శారా జీవించిన సంవత్సరములు ఎన్ని?

23. అబ్రాహాము పెద్ద దాసుని పేరేమి?

24. అబ్రాహాము సోదరుడైన నాహోరు భార్య పేరేమి?

25. హాగరును, ఇష్మాయేలును వెళ్ళగొట్టినప్పుడు వారు ఏ అరణ్యమునకు వెళ్ళిరి?

**గమనిక :** ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు బైబిలు నుండి గ్రహించవచ్చును. మీరు ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా బైబిలు జ్ఞానమును సంపాదించాలన్నదే మా ఉద్దేశ్యం. కావున ప్రతి ఒక్కరూ ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొని బైబిలు జ్ఞానము సంపాదించటంతో పాటు బహుమతులు గెలుపొందవలసినదిగా కోరుచున్నాము.